AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
బుధవారం 21, మే 2025 | సంపుటి : 15 | సంచిక : 203 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్

## సిఎం రేవంత్‌తో రష్యా కాన్సుల్ జనరల్ భేటీ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెన్నైలోని రష్యా కాన్సుల్ జనరల్ శ్రీ వాలెరీ ఖోడ్జాయేవ్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలంగానలో చేపట్టిన అభివృద్ధి పనులను, పెట్టుబలుకు సంబంధించిన అంశాలను చర్చించారు. ఫ్యూచటర్ సిటీతో పాటు పలు అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం.





## ఆపరేషన్ సింధూర్ చిన్న యుద్ధమే

- పహల్గామ్ పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయారు
- కేంద్రాన్ని ఆడిపోసుకున్న మల్లికార్జున ఖర్గే

జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకుల ప్రాణాలు రక్షించడంతో కేంద్రం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ చిన్న యుద్ధం అని అభివర్ణించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ముందే ప్రధాని నరేంద్రమోడీకి సమాచారం ఉందని ఆరోపించారు. ఆ తర్వాతే ఆయన తన పర్యటనను రద్దు చేసుకున్నారని ఖర్గే మరోసారి అన్నారు. దాడి జరిగే అవకాశం ఉందని ప్రజలకు ముందే ఎందుకు తెలియజేయలేదు అని ప్రశ్నించారు. కర్ణాటకలో జరిగిన సమర్పణే సంకల్ప ర్యాలీలో పాల్గొన్న ఖర్గే మాట్లాడుతూ.. ప్రధాని మోడీ ఏప్రిల్ 17న కాశ్మీర్‌లో పర్యటించి ఉండాల్సింది, కానీ నిఘా వర్గాల సమాచారం మేరకు రద్దు చేసుకున్నారని, దీని గురించి మీకు ముందే తెలుసా..? అని ప్రధానిని ప్రశ్నించారు.



వార్త 2లో


## మినీ అంగన్‌వాడీల జీతాలు పునరుద్ధరించాలి

- పెంచిన జీతాలు ఎలా తగ్గిస్తారో చెప్పాలి
- తెలంగాణ రైజింగ్ అంటే ఇదేనా
- సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ



వార్త 2లో







## కాళేశ్వరం కమీషన్ దూకుడు

- విచారణలో మరింత వేగం
- కేసీఆర్ తదితరులకు నోటీసులు
- జూన్ 5న విచారణకు రావాలని ఆదేశం
- 6న హరీష్ రావు, 9న ఈటెలల హాజరుకు నోటీసులు

కాళేశ్వరం కమిషన్ దూకుడు పెంచింది. ఇంతకాలం అధికారులను విచారించిన కమిషన్ ...ఇప్పుడు ఇందులో కీలకంగా ఉన్ననేతలను విచారణకు పిలుస్తోంది. ఈ క్రమంలో భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఆయనతో పాటు- మాజీ మంత్రి హరీశ్‌రావు, భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌కూ జారీ చేసింది. 15 రోజుల్లో కమిషన్ ఎదుట హాజరుకావాలని పేర్కొంది.

వార్త 2లో



## కాళేశ్వరం విచారణను నీరుగార్చే కుట్ర

- బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కుట్ర రాజకీయం
- బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

వార్త 2లో

## భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం

- జూన్ 2నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వే
- కొత్తగా 6 వేల మంది సర్వేయర్ల నియామకం
- భూభారతి చట్టంతో భూయజమానులకు హక్కు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

:భూ సమస్యల శాశ్వత పరిష్కరారానికి కొత్తగా భూ భారతి చట్టం తీసుకొచ్చామని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వేలు ప్రారంభం అవుతాయని, ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలో రెవిన్యూ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని తెలిపారు. అందుకోసం 6 వేల మంది సర్వే యర్లను కొత్తగా నియమిస్తున్నట్లు- చెప్పారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరి తోటలో భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు.



వార్త 2లో



## కాళేశ్వరం కమీషన్ నోటీసులు

హుటాహుటిన కేసీఆర్‌ను కలిసిన హరీష్‌రావు

గజ్వేల్, అక్షిత ప్రతినిధి :

కాళేశ్వరం విచారణ కమిషన్ నోటీసులు జారీచేసిన నేపథ్యంలో హుటాహుటిన హరీష్ రావు ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో కెసిఆర్‌ను కలిసారు సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు కలిశారు. కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. జూన్ 5న విచారణకు రావాలని కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీ-సులు జారీ చేసిన సంగతి తెలిసిందే. కేసీఆర్‌తోపాటు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌కు కూడా కమిషన్ నోటీసులిచ్చింది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ చేస్తోంది. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారికి కమిషన్ నోటీ-సులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది.

# కాళేశ్వరం కమిషన్ దూకుడు

### విచారణలో మరింత వేగం

### కేసీఆర్ తదితరులకు నోటీసులు

### జూన్ 5న విచారణకు రావాలిన ఆదేశం

### 6న హరీష్ రావు, 9న ఈటెలల హాజరుకు నోటీసులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాళేశ్వరం కమిషన్ దూకుడు పెంచింది. ఇంతకాలం అధికారులను విచారించిన కమిషన్ ...ఇప్పుడు ఇందులో కీలకంగా ఉన్ననేతలను విచారణకు పిలుస్తోంది. ఈ క్రమంలో భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఆయనతో పాటు- మాజీ మంత్రి హరీశ్‌రావు, భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌కూ జారీ చేసింది. 15 రోజుల్లో కమిషన్ ఎదుట హాజరుకావాలని పేర్కొంది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారిద్దరికీ కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పా-టైన ఈ కమిషన్.. నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీ-కంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులు.. ఇలా అందరినీ విచారించింది. ఎప్పటికప్పుడు అవసరానికి తగ్గట్లుగా ప్రభుత్వం 7 సార్లు కమిషన్ గడువును పొడిగించింది. గత నెలాఖరులో ఒక నెల మాత్రమే గడువు పొడిగించింది. దీనిప్రకారం ఈ నెలాఖరుకు కమిషన్ గడువు పూర్తికావాలి. ఈ నెల 21న లేదా 22న జస్టిస్ పీసీ ఘోష్ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారనే ప్రచారం జరిగింది. అయితే విచారణలో.. సీనియర్ ఇంజినీర్లు, అధికారుల్లో ఎక్కువమంది గత ముఖ్యమంత్రి సమక్షంలో నిర్ణయాలు జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే పలు నిర్ణయాలను అమలుచేశామని చెప్పిన నేపథ్యంలో.. వీటిపై కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలనే నిర్ణయంతో కమిషన్ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం నిర్మాణం వ్యవహారం లో నిజాన్ని నిగ్గు తేల్చాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. దాదాపు ఏడాదిన్నరగా కమిషన్ విచారణ కొనసాగుతోంది. కమిషన్ విచారణ గడువు ఈ నెలాఖరితో ముగియనుంది. అయితే కమిషన్ గడువును ప్రభుత్వం మరో రెండు నెలలపాటు అంటే జూలై 31 వరకు పొడిగిచింది. కమిషన్ విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన ఏఈలు, డీఈలు, ఎస్ఈలతో పాటు- రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. వారి నుంచి అఫిడవిట్లరూపంలో వాంగ్మూలాన్ని స్వీకరించి.. వాటిని క్రాస్ ఎగ్జామిన్ చేయడంతో పాటు- బహిరంగంగా విచారించింది. ప్రాజెక్టులను నిర్మించిన కంపెనీల ప్రతినిధులను కూడా విచారించింది. అలాగే ప్రాజెక్ట్ డిజైన్లు చేసిన కంపెనీల ప్రతినిధులను కూడా కమిషన్ విచారణ చేసింది. ఈ ఏడాది పాటు- సుదీర్ఘంగా జరిపిన ఈ విచారణలో దాదాపు అందరూ కూడా కేసీఆర్ పేరే చెప్పినట్లు తెలుస్తోంది. బ్యారేజీకి సంబంధించిన స్థలాల ఎంపికను ఎవరు చేశారని ప్రశ్నించగా.. ప్రధానంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరునే ప్రస్తావించినట్లు- సమాచారం. స్థలాల ఎంపిక, బ్యారేజీలకు సంబంధించి కీలక నిర్ణయాలు, చెల్లింపుల నిర్ణయాల్లో కూడా ఆనాటి సీఎం కేసీఆర్, అప్పటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ప్రమేయంతో జరిగినట్లు- ప్రాథమిక నిర్ధారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వచ్చినట్లు- తెలుస్తోంది. అలాగే కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపు తుది దశకు చేరుకుంది. ఇప్పటి వరకు వచ్చిన వివరాలతో ఓ నివేదికను కూడా సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయకుండా నివేదిక ఇస్తే బీఆర్ఎస్ తప్పుడు సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉందని భావించిన కమిషన్.. కేసీఆర్‌ను స్వయంగా విచారించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే కేసీఆర్ సహా హరీష్, ఈటలకు నోటీసులు పంపించింది. అయితే కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేక న్యాయపరంగా ఎదుర్కుంటారా అనేది చర్చనీయాంశంగా మారింది.

## కాళేశ్వరం విచారణను నీరుగార్చే కుట్ర

### బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కుట్ర రాజకీయం

### బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాళేశ్వరం కూలడానికి కారణమేవరో తేల్చడానికి ఇంత ఆలస్యమెందుకని బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ప్రశ్నించారు. కాళేశ్వరం విచారణను నీరు గార్చేందుకు ప్రయత్నం జరుగుతోందని అన్నారు. విద్యుత్తు కొనుగోళ్ల విషయంలోనూ విచారణను నీరుగార్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య డీల్ కుదరడం వల్లే ఈ విచారణలను పక్కదోవ పట్టిస్తున్నారని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు కొన్ని వేల కోట్లు- ఖర్చు చేసి కాళేశ్వరం ప్రాజెక్ట్ పూర్తి చేశారని ప్రభాకర్ అన్నారు. సాగునీరు ఇచ్చే సమయానికి ఆ ప్రాజెక్టు కుంగిపోయిందని చెప్పారు. రేవంత్ ప్రభుత్వం ధాన్యాన్ని కొనకుండా రైతులను ఇబ్బంది పెడుతోందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆరోపించారు. దళారులకు ధాన్యం వదిలిపెట్టడంతో ఇష్టారాజ్యంగా మారిందని విమర్శించారు. ధాన్యం కొనేవారు లేక రైతులు నష్టపోతున్నారని అన్నారు. ధాన్యం కేంద్రాలను మండల స్థాయిలో ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. ఈ అంశంపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తానని చెప్పారు. బీర్లు, భూములు అమ్ముతున్న ప్రభుత్వం తాజాగా రాష్ట్రమంతా అందాల భామలను తిప్పుతోందని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వ వాటా విడుదల చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి ఆలస్యం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ అంశంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎంపిక రొటీన్ ప్రాసెస్‌లో జరుగుతుందని తెలిపారు. త్వరలో అధ్యక్షుడి ఎంపిక ఉంటుందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం

### జూన్ 2నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వే

### కొత్తగా 6 వేల మంది సర్వేయర్ల నియామకం

### భూభారతి చట్టంతో భూయజమానులకు హక్కు

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

**పెద్దపల్లి, అక్షిత ప్రతినిధి :**

):భూ సమస్యల శాశ్వత పరిష్కరారానికి కొత్తగా భూ భారతి చట్టం తీసుకొచ్చామని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వేలు ప్రారంభం అవుతాయని, ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలో రెవిన్యూ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని తెలిపారు. అందుకోసం 6 వేల మంది సర్వేయర్లను కొత్తగా నియమిస్తున్నట్లు- చెప్పారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోటలో భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రతి సర్వే నెంబర్ ను తెలిపేలా భూములకు భూదార్ కార్డులు ఇస్తామని ఈ సందర్భంగా చెప్పారు. భూ సమస్యల పరిష్కారం కోసం అధికారులు గ్రామాల్లోకి వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో పేద వారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు పని చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రతి నిరుపేదకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని భరోసా ఇచ్చారు. ప్రతి నియోజకవర్గానికి సంవత్సరానికి 3 వేల 5 వందల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం దేశానికే ఆదర్శమని ఐటీ- శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో పాల్గొన్న ఆయన.. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ బాగాలేకున్న సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపడం లేదన్నారు. పేదవారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు పని చేయాలని ఆదేశించారు. ఎన్నికల హామిలో సతమత మవుతున్న ఆర్థిక వ్యవస్థను దారిలో పెడుతున్నామని తెలిపారు.

# మినీ అంగన్‌వాడీల జీతాలు పునరుద్ధరించాలి

### పెంచిన జీతాలు ఎలా

### తగ్గిస్తారో చెప్పాలి

### తెలంగాణ రైజింగ్ అంటే ఇదేనా

### సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మినీ అంగన్వాడీ కార్యకర్తలను అంగన్వాడీలుగా గుర్తించి పూర్తి జీతం చెల్లించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. అంగన్వాడీలుగా గుర్తించి ఏడాది దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇప్పటికీ పెరిగిన జీతం ఇవ్వలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఇచ్చిన జీవోను కాపీ కొట్టి రేవంత్ సర్కార్ ప్రచారం చేసుకున్నదని మండిపడ్డారు. మూడు నెలలు మాత్రమే పెంచిన జీతం ఇచ్చి గతేడాది కాలంగా వారిని పాత జీతానికే పని చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జీతాన్ని రూ.13,650 నుంచి తిరిగి రూ.7,800కి తగ్గించడం దారుణమని, బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమోనని ఎద్దేవా చేశారు. అన్నింటా తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు లేఖ రాశారు. జనవరి 2024 నుంచి 12 నెలలకు పెరిగిన జీతాలు పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్‌చేశారు. అంగన్వాడీ కేంద్రాలుగా మారిన ప్రతీ చోట హెల్పర్లను నియమించాలన్నారు. మే నెల పెరిగిన జీతాలు అందని జిల్లాల్లో తక్షణమే చెల్లించాలన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న మహిళల కడుపు కొడుతున్నాదని మండిపడ్డారు. మే నెల జీతాన్ని 8 జిల్లాల్లో మాత్రమే ఇచ్చి మిగతా జిల్లాల వారికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మినీ అంగన్వాడీలు ప్రచార సాధనాలు కాదని, వారికి నిజమైన గౌరవం ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మినీ అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న మానసిక వేదన, వారి కుటుంబాలు ఎదుర్కొంటు-న్న ఇబ్బందుల గురించి మీ దృష్టికి తీసుకురాదలిచాను. రాష్ట్రవ్యాప్తంగా 3,989 మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలున్నారు .వీరంతా మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అత్యంత పేదవర్గాలకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారు. మినీ అంగన్వాడీ కార్యకర్తల కష్టాలను గుర్తించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 5న వారికి అంగన్వాడీలుగా పదోన్నతి కల్పిస్తూ జీవో జారీ చేసింది. అయితే, ఎన్నికల కోడ్ కారణంగా ఈ ఉత్తర్వులు అమలు కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీతక్క.. మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మినీ అంగన్వాడీలను అంగన్వాడీలుగా గుర్తిస్తూ మొదటి సంతకం చేసిన సంగతి మీకు తెలిసే ఉంటుంది. 2023 డిసెంబర్ 15న ఇదే విషయంపై జీవో కూడా జారీ చేశారు. కానీ, అది గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో. దాన్నే తిరిగి కొత్తగా ప్రచారం కోసం విడుదల చేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేశారు. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలలు అంగన్వాడీ పే గ్రేడ్‌లో రూ.13,650 జీతం చెల్లించిన ప్రభుత్వం, ఆ తర్వాత మినీ అంగన్వాడీ జీతం రూ.7,800కి తగ్గించి, 2025 ఏప్రిల్ వరకు అదే జీతం చెల్లించింది. ఈ విధంగా, మూడు నెలలు అంగన్వాడీలుగా గుర్తించి, తిరిగి సంవత్సర కాలం మినీ అంగన్వాడీ జీతాలతో పనిచేయించడంతో వీరి కుటుంబాలకు తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికి గురిచేసింది. బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమో! అన్నిట్లో తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మినీ అంగన్వాడీలు తమ హక్కుల కోసం మంత్రిని, అధికారులను అనేకసార్లు కలిసినా, ప్రభుత్వం స్పందించలేదు. బీఆర్ఎస్ పార్టీ ఈ విషయంపై ప్రశ్నించిన తర్వాత, 2025 ఏప్రిల్‌లో మళ్లీ పాత జీవోను తిరిగి విడుదల చేస్తూ, మినీ అంగన్వాడీలను అంగన్వాడీలుగా గుర్తిస్తున్నామని ప్రచారం చేసుకున్నారు.ఒకే పనికి రెండు సార్లు జీవోలు జారీ చేసి, రాజకీయ ప్రచారం చేసుకోవడం తప్ప, మినీ అంగన్వాడీలకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పి మరీ మహిళలను మోసం చేశారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేస్తామని మోసం, రాష్ట్రంలో ప్రతి మహిళకు 2,500 రూపాయలు ఇస్తామని మోసం, మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మారుస్తానని మోసం, లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తామని మోసం, కల్యాణ లక్ష్మితో పాటు- తులం బంగారం ఇస్తామని మోసం, చదువుకునే ఆడపిల్లలకు స్కూటీ-లు ఇస్తానని మోసం, అంగన్వాడీలకు 18,000 నెలసరి జీతం పెంచుతామని మోసం, మినీ అంగన్వాడీలను అంగన్వాడీలను చేస్తామని మోసం. ఇలా కాంగ్రెస్ మహిళలకు చేసిన మోసాల లిస్ట్ రాస్తే చాంతాండంత అవుతుందన్నారు.

## ఆపరేషన్ సింధూర్ చిన్న యుద్ధమే

### పహల్గామ్ పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయారు

### కేంద్రాన్ని ఆడిపోసుకున్న మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకుల ప్రాణాలు రక్షించడంతో కేంద్రం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ చిన్న యుద్ధం అని అభివర్ణించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ముందే ప్రధాని నరేంద్రమోడీకి సమాచారం ఉందని ఆరోపించారు. ఆ తర్వాతే ఆయన తన పర్యటనను రద్దు చేసుకున్నారని ఖర్గే మరోసారి అన్నారు. దాడి జరిగే అవకాశం ఉందని ప్రజలకు ముందే ఎందుకు తెలియజేయలేదు అని ప్రశ్నించారు. కర్ణాటకలో జరిగిన సమర్పణే సంకల్ప ర్యాలీలో పాల్గొన్న ఖర్గే మాట్లాడుతూ.. ప్రధాని మోడీ ఏప్రిల్ 17న కాశ్మీర్‌లో పర్యటించి ఉండాల్సింది, కానీ నిఘా వర్గాల సమాచారం మేరకు రద్దు చేసుకున్నారని, దీని గురించి మీకు ముందే తెలుసా..? అని ప్రధానిని ప్రశ్నించారు. దీని గురించి ఎందుకు ప్రజలకు సమాచారం ఇవ్వలేదు, ముందే హెచ్చరించి ఉంటే 26 మంది ప్రాణాలను కాపాడగలిగే వాళ్లం అని అన్నారు. ఇప్పుడు అక్కడక్కడ చిన్న యుద్ధాలు జరుగుతున్నాయి. పాకిస్తాన్ చైనా మద్దతుతో భారతదేశాన్ని తక్కువ అంచనా వేస్తోందని అన్నారు. 26మంది పౌరులు మరణించగా, ప్రధాని మోదీ బీహార్‌లో ర్యాలీ నిర్వహించడంలో బిజీగా ఉన్నారు. రెండు అఖిలపక్ష సమావేశాలు జరిగాయి, ప్రధానమంత్రి కూడా హాజరు కాలేదు. మేము ఆ సమావేశాలకు దూరంగా ఉంటే, మమ్మల్ని దేశద్రోహులుగా పిలుస్తారు. కానీ మోదీ వాటిని సమావేశాలకు రాకుంటే, దానిని దేశభక్తిగా ముద్ర వేస్తారు. ఈ ద్వంద్వ ప్రమాణాలు ఎందుకని ఖర్గే ప్రశ్నించారు. ఖర్గే వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ సంబిత్ పాత్రా తీవ్రంగా స్పందించారు. దేశాన్ని, సాయుధ దళాల ధైర్యాన్ని మోసం చేయడమే అని అన్నారు. 'ఆపరేషన్ సిందూర్ ఒక చిన్న యుద్ధం అని ఖర్గే జీ చెబుతున్నారు. మన సాయుధ దళాలు పాకిస్తాన్‌లోకి ప్రవేశించి అక్కడ తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై దాడి చేశాయని, 100 మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రాహుల్ గాంధీ, ఖర్గే జీ అర్థం చేసుకోలేకపోతున్నారా? పాకిస్తాన్ 11 వైమానిక స్థావరాలు ధ్వంసం అయ్యాయి, నేడు పాకిస్తాన్ బాధతో ఏడుస్తోందని అన్నారు.

## ఉత్తరాఖండ్‌లో విరిగిపడ్డ కొండచరియలు

### చిక్కుకు పోయిన

### వందలాదిమంది యాత్రికులు

**డెహ్రాడూన్, అక్షిత ప్రతినిధి :**

ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. పితోరాగఢ్ జిల్లా సమీపంలో కైలాస్ మానసరోవర్ యాత్ర మార్గంలో అవి విరిగి పడడటంతో వందలాది యాత్రికులు చిక్కుకుపోయారు. వారితోపాటు- స్థానికులు కూడా ఉన్నారు. ఆ మార్గాన్ని అందుబాటు- లోకి తెచ్చే విధంగా స్థానిక యంత్రాంగం సహాయ చర్యలు ప్రారంభించింది. శిథిలాలను తొలగించేందుకు బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ బృందం అక్కడకు చేరుకుంది. తాజా ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని, అధికారులు వెల్లడించారు. పరిస్థితులు మెరుగుపడేవరకు యాత్రికులు అక్కడే ఉండాలని, సూచించారు. ఐదేళ్లుగా నిలిచిపోయిన కైలాస్ మానసరోవర్ యాత్రను ఈ ఏడాది జూన్ నుంచి తిరిగి ప్రారంభిస్తున్నట్టు- కేంద్ర ప్రభుత్వం గత నెల అధికారికంగా ప్రకటించింది. జూన్ నుంచి ఆగస్టు వరకూ కొనసాగనున్న ఈ యాత్ర ఉత్తరాఖండ్, సిక్కింలలో ప్రారంభం కానుందని విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. 50 మంది యాత్రికుల చొప్పున 5 బృందాలు ఉత్తరాఖండ్ లోని లిపులేఖ్ పాస్ నుంచి, 10 బృందాలు సిక్కిం నాథులా పాస్ నుంచి ఈ యాత్రకు తరలివెళ్తాయని వెల్లడించింది. యాత్రకోసం దరఖాస్తులను ÷ఖపా.గు. లో సమర్పించ వచ్చని కంప్యూటర్ జనరేటెడ్ విధాపం ఆధారంగా యాత్రికులను ఎంపిక చేస్తామని పేర్కొంది. కొవిడ్ కారణంగా -కై-లాస్ పర్వతం, మానసరోవర్ సరస్సు యాత్ర 2020 లో ఆగిపోయింది. ఆ తర్వాత గల్వాన్ కారణంగా భారత్, చైనాల మధ్య సంబంధాలు దెబ్బతినడంతో యాత్ర పునరుద్ధరణ చర్యలు ముందుకు సాగలేదు. గత ఏడాది రష్యాలో ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల భేటీ- అనంతరం ఇరు దేశాల సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చే చర్యలు మొదలయ్యాయి

## గోల్డ్ స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రన్యారావుకు ఊరట

### షరతులతో కూడిన బెయిల్ మంజూరు

**బెంగళూరు, అక్షిత ప్రతినిధి :**

: గోల్డ్ స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రన్యారావుతోపాటు- తరుణ్ రాజ్ కొండూరుకు బెంగళూరు కోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. ఆర్థిక నేరాల ప్రత్యేక కోర్టు ఇద్దరికీ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ. 2 లక్షల చొప్పున వ్యక్తిగత బాండ్, ఇద్దరి పూచీకత్తుతో బెయిల్ ఇచ్చింది. అధికారులు పిలిచిన సమయంలో తప్పనిసరిగా విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. సాక్షాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించ వద్దని, దర్యాప్తు అధికారులకు సహకరించాలని, కోర్టు నుంచి ముందస్తు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్ల కూడదని , భవిష్యత్తులో ఇదే తరహాలో నేరాల్లో పాల్గొనవద్దని కోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే బెయిల్ రద్దవుతుందని హెచ్చరించింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇం-టె-లిజెన్స్ 60 రోజుల్లోగా ఛార్జిషీట్‌ను దాఖలు చేయలేకపోయారు. ఈ నేపథ్యంలో వీరు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించారు. బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు , షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కన్నడ నటి అయిన రన్యారావును మార్చి 3న డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇం-టె-లిజెన్స్ అధికారులు అరెస్టు చేశారు. విమానాశ్రయంలో ఆమెను అదుపు లోకి తీసుకుని రూ. 12.56 కోట్ల విలువైన 14.2 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇదే కేసులో తరుణ్‌రాజ్, సాహిల్ సకారియా జైన్‌లను అరెస్టు చేశారు. ప్రస్తుతం ఈ ముగ్గురు బెంగళూరు లోని పరప్పన అగ్రహార కేంద్ర జైలులో ఉన్నారు. ఇదిలా ఉండగా, కేంద్రం ముగ్గురిపై ఏప్రిల్ 22న కాఫిపోసా చట్టాన్ని ప్రయోగించింది. బెయిల్ లేకుండా దాదాపు సంవత్సరం పాటు- నిందితులను నిర్బంధించడానికి ఈ చట్టం వీలు కల్పిస్తుంది. ఇటీ-వల రన్యా తల్లి చట్టం కింద ఆమెను నిర్బంధించడాన్ని సవాలు చేస్తూ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై అభ్యంతరాలు దాఖలు చేయాలని కేంద్రాన్ని కోర్టు ఆదేశించింది. ఈ కేసు విచారణ జూన్ 3 వ తేదీకి వాయిదా పడింది.

## హైదరాబాద్‌లో మరో అగ్నిప్రమాదం

**హైదరాబాద్,**

నగరంలో మరో అగ్నిప్రమాదం జరిగింది. నగరంలోని ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఓ భవనం రెండో అంతస్తులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. భారీగా మంటలు ఎగసిపడుతుండటంతో దట్టంగా పొగ కమ్ముకుంది. మంటలు చెలరేగడంతో భవనంలోని నివాసితులు వెంటనే కిందకు వచ్చి ప్రాణాలు కాపాడుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైరింజన్లతో మంటలను అదుపు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. కాగా, రెండు రోజుల క్రితం పాతబస్తీలో భారీ అగ్నిప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో ఒకే కుటు-ంబంలోని 17మంది ప్రాణాలు కోల్పోయారు.

## వికారాబాద్ ప్రమాదపై సిఎం దిగ్భ్రాంతి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వికారాబాద్ జిల్లా రంగాపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స, తక్షణ సహాయక చర్యలను అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. మృతుల కుటు-ంబాలకు ఆయన సానుభూతి తెలియజేశారు. కాగా, వికారాబాద్ జిల్లాలోని పరిగి మండలం రంగాపూర్ సమీపంలో ఇవాళ (మంగళవారం) తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న వారిలో నలుగురు మృతి చెందగా, 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులు పరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## పెంచిన మెట్రో ఛార్జీల్లో స్వల్పంగా తగ్గింపు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నగర వాసులకు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గుడ్ న్యూస్ చెప్పింది. ఇటీవల మెట్రో చార్జీలను భారీగా పెంచిన యాజమాన్యం కాస్త దిగొచ్చింది. తాజాగా మెట్రో రైలు సంస్థ టికెట్ ధరలను సవరించింది. మంగళవారం మెట్రో చార్జీలను తగ్గిస్తున్నట్లు- ప్రకటించింది. పెంచిన ధరలపై 10 శాతం చార్జీలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తగ్గించిన టికెట్ ధరలను మే 24వ తేదీ నుండి అమలులోకి తీసుకురానున్నట్టు- వెల్లడించింది. కాగా, ఇటీ-వల కనిష్టంగా ఉన్న రూ.10 టికెట్ ధరను 12 రూపాయలకు పెంచింది. గరిష్టంగా ఉన్న 60 రూపాయల టికెట్ ధరను 75 రూపాయలకు పెంచిన సంగతి తెలిసిందే.

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. మంగళవారం, జిల్లాలోని యశ్వంతాపూర్ పరిధిలో గల క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో నేటి నుంచి ఐదు రోజుల పాటు జరగనున్న రెండో విడత జిల్లా స్థాయి ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై, ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సమాజ స్థాపనలో విద్యార్థులను ఉన్నతమైన, ఆదర్శవంతమైన విద్యార్థులుగా సిద్ధం చేయాలని సూచించారు. అందుకు







అనుగుణంగా సామర్థ్యాల పెంపునకు నిర్వహిస్తోన్న ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులని, తాము నేర్చుకుంటూ విద్య బోధన చేసినప్పుడే విద్యార్థుల్లో గుణాత్మకమైన మార్పు సాధించవచ్చన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలు నూతన విషయాలను తెలియజేస్తాయని, ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో అందిస్తోన్న అంశాలను ఆకలింపు చేసుకొని, విద్యార్థుల్లో ఆశించిన మార్పుల సాధనే లక్ష్యంగా పని చేయాలన్నారు. వేల ఏళ్లుగా ఉన్న అసమానతలను విద్య ద్వారానే తగ్గించే అవకాశం ఉందని, విద్య ద్వారా జీవన ప్రమాణాలు మెరుగవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ భోజన్న, ఏఎంఓ శ్రీనివాస్, ఏసీజీఈ రవి కుమార్, జీసీడీఓ గౌసియా బేగం, కోర్సు ఇంఛార్జులు మల్లిఖార్జున్, యాదగిరి, ఆనంద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ ఎం.ఎ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దాపూర్ మహిపాల్ రెడ్డి, వీణ దంపతుల కుమారుడి తొలి సంవత్సరం జన్మదిన వేడుకలకు శేరిలింగంపల్లి నియోజక వర్గ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై శివాన్ష్ రెడ్డి ని ఆశీర్వదించారు. అలాగే జన్మదిన వేడుకలకు హాజరైన అతిథులు బాబు కి జన్మ దిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీర్వాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలింగ్ యాదగిరి గౌడ్, మన్నెపల్లి సాంబశివరావు, శివ, సునీల్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కడుకుంట్ల రాంబాబు, బాలు మహేందర్, నవీన్ నేత, సురేష్ యాదవ్, సతీష్, కొండా అశోక్ గౌడ్, పత్తి ప్రవీణ్, సిద్దాపూర్ రాజు రెడ్డి, సత్య రాజ్, నరేందర్, విజయ భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్, హీరా వరుణ్, ఓంకార్, శంకర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేటలో వినాయక మార్ట్ ప్రారంభోత్సవం...



**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో బచ్చన్నపేట ప్రధాన చౌరస్తా... చేర్యాల రోడ్డు...ఓల్డ్ (పాత) సెంట్రల్ బ్యాంక్ లో... సోమవారం రోజున ఉదయం 9 గంటలకు,... నూతన వినాయక మార్ట్ ను యజమానుల బృందం చే గొప్ప ప్రారంభోత్సవం జరిగింది... ఈ షాపింగ్ మార్ట్ లో 20 రోజులపాటు 499/- రూపాయల వస్తువులు కొనుగోలు చేస్తే... ఈ ప్రాంత ప్రజలకు 20 రోజుల తర్వాత డ్రా సిస్టంలో... ప్రోత్సాహక బహుమతులు ఉన్నాయన్నారు. ప్రజలు వివాహాది శుభకార్యాలకు, సభలు సమావేశాలకు, పండగలకు అన్ని రకాల వస్తువులు ఉన్నట్లు వారు తెలిపారు. ఉదయము సమయంలో మహిళలు యువకులు రాజకీయ నాయకులు వినాయక మార్ట్ కు చేరుకొని గొప్పగా ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజా సేవకులు జంగిటి విద్యనాథ్... కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వయం ఉపాధితో కష్టపడి వ్యాపార రంగాలలో రాణించి... ఉన్నత శిఖరాలను అధిరోహించాలని... ఆకాంక్షించారు. కస్టమర్ల మన్నన పొందాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఈ ప్రాంత ప్రజలు మహిళలు, యువకులు, మండలంలోని పలు గ్రామాల ప్రజలు... కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి, బాలకిషన్ గౌడ్ ,గుర్రపు బాలరాజు, చెరుకూరి శ్రీనివాస్, దిడిగా రమేష్, భాస్కర్ సిద్ధులు, కర్ణాకర్, గణపతి, ఈ ప్రాంత ప్రజలు తదితరులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

## తండ్రిని హత్యచేసి తల్లి జైలుకు

**అనాధలైన ఆడ పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలి**

**కొడారి వెంకటేష్ బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు.**



**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

ఓ కన్నతల్లి, స్వార్థంతో శారీరక సుఖం కోసం తన ప్రియుడితో కల్సి సొంత భర్తను హత్యచేసి జైలు కెళ్ళిన సంఘటనలో అనాధలైన ఇద్దరు ఆడ పిల్లలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన అనాధలైన ఆడ పిల్లలను కలిసి వారికి అండగా ఉంటామని వారికి మనోధైర్యం కల్పించారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని సింగన్న గూడెంలో బేర సురేష్ తన భార్య మంగ, పిల్లలు అక్షర (12), లాస్య (3) లతో కలిసి ఉంటున్నాడు. కొంతకాలంగా మంగ, ఆటో డ్రైవర్ స్వామి తో వివాహేతర సంబంధం పెట్టుకొని ,భర్త సురేష్ ను, పిల్లలను నిర్లక్ష్యం చేస్తుంది. ఇది మంచి పద్ధతి కాదని మంగను మందలించిన భర్త సురేష్ ను, ప్రియుడు స్వామితో కలిసి ఈనెల 14 న హత్యచేసి, వలిగొండ మండలం సంగెం సమీపంలోని భీమలింగం కాలువలో పడ వేసారు. వలిగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితులైన బేర మంగ, ప్రియుడు పల్లెర్ల స్వామి లను అరెస్టు చేసి జైలుకు పంపారు. ఈ సంఘటనలో అనాధలైన ఇద్దరు ఆడ పిల్లలు అక్షర, లాస్య లను జిల్లా కలెక్టర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దత్తత తీసుకొని వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ కోరారు.

## భద్రకాళీ అమ్మ ను దర్శించుకున్న కాకతీయ సామ్రాజ్య వారసుడు రాజు కమల్ చంద్ర బంజ్ దేవ్

**వరంగల్,అక్షిత బ్యూరో:**

కాకతీయ సామ్రాజ్య వారసుడు, 22వ రాజు కమల్ చంద్ర బంజ్ దేవ్ వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్, దాస్యం వినయ్ భాస్కర్ లు భద్రకాళి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పోచమ మైదానంలోని రాణి రుద్రమదేవి విగ్రహానికి పూలమాల వేశారు. తరువాత ఖిలా వరంగల్‌లోని శంభుని దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీలు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నరు



# సాగు పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండలంలోని మరిముస్త్యాల గ్రామంలో ఆదివారం నాడు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మెరుగైన సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు,వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని కొమురవెల్లి మండలం మర్రి ముస్త్యాల గ్రామంలోని రైతువేదికలో ఏరువాక కేంద్రం మరియు వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నల వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా.టి.శ్రీజయ, ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నలవారు మాట్లాడుతూ రైతు సోదరులకు ఆరు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా యూరియా వాడకాన్ని తగ్గించడం, రసాయనాలను అవసరం మేరకు వినియోగించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడడం,ఖరీఫ్ లో రైతులు ఉపయోగించే విత్తనాలు కొన్నప్పుడు రసీదును భద్రపరచుకోవడం. వివిధ పంటల్లో సాగునీటిని ఆదా చేసే అవసరమైన పరిజ్ఞానాన్ని, ప్రత్యామ్నాయ పంటల వివరాలను,చెట్ల పెంపకం లాంటి అంశాలపై అవగాహనకల్పించారు. తర్వాత జిల్లా వ్యవసాయ అధికారి టి.రాధిక ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని సాగు ఖర్చు తగ్గించుకుని వ్యవసాయంలో శాస్త్రీయ మెలకువలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించి అన్నింటిలో ముందంజలో ఉండాలనిఅన్నారు, రైతులు విత్తనాలు,పురుగు మందులు ఎరువులు కొనుగోలు చేసినపుడు తప్పకుండా రశీదు తీసుకోవాలని మరియు పంట కాలం పూర్తి అయ్యే వరకు భద్రపర్చుకోవలని కోరారు. రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గిస్తూ సమగ్ర వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని రైతులను కోరారు. నేల ఆరోగ్యాన్ని కాపాడాలని వరి కొయ్యకల్లు కల్చవద్దనిఅన్నారు. సాగు ఖర్చు తగ్గించకోడానికి సేంద్రియ ఎరువులు వినియోగం పెంచాలని నేల సమతుల్యతను కాపాడాలని పంట దశాలను బట్టి ఎరువులను 2నుండి 3 దఫాలుగా వేసుకుని దాని వినియోగ సామర్థ్యాన్ని









పెంచుకోవాలని కోరారు. తర్వాత డా.సి. హెచ్. పల్లవి,ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త,మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని సంరక్షించడానికి పచిరొట్ట ఎరువులైన జిలుగు, జనుము,పిల్లి పెసరను వేసుకోవాలని తెలిపారు. వచ్చే వానాకాలం సిజన్లో రైతులు వివిధ పంటలలో సాగు చేసే యాజమాన్య పద్ధతులు,వరి పంటలలో నేరుగా విత్తనాలు వెదజల్లి అధిక దిగుబడులు పొందేవిదంగా సలహాలు, సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతుల సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. బోగేశ్వర్,హార్టికల్చర్ అధికారిణి కె. కౌసల్య, ఆయిల్ ఫెడ్ జిల్లా మేనేజర్ భాస్కర్,పంచాయత్ సెక్రటరీ రాజమణి, వ్యవసాయ విస్తరణ అధికారులు భాస్కర్ రెడ్డి,రవళి, కొమురవెల్లి మండల మరియు మర్రి ముస్త్యాల గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

## హాజరైన వైస్ ఛాన్సర్ ఆల్తాఫ్ జానయ్య

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

మాల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి రైతు వేదిక వద్ద మంగళవారం రోజు"రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో భాగంగా జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఆల్తాఫ్ జానయ్య, విశ్వవిద్యాలయం డైరెక్టర్ శ్రీనివాస్ శాస్త్రవేత్తలు రామకృష్ణబాబు, వనం సునీత యువ శాస్త్రవేత్తలు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఏడిఏ సుజాత, ఏవో రవినాథ్, ఏఈఓ వసంత, యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్,నల్లవెల్లి మాజీ ఎంపిటిసి ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, నల్లవెల్లి మాల్ గ్రామాల రైతులు గొల్లపల్లి భాస్కర్,ఏనుక శేఖర్, బాణాల శీను గిరి,గాలయ్య గిరి ముత్యాలు బోడ, ముత్యాలు కలకొండ పర్వతాలు,యువ రైతులు పాల రాజు, పాల మధుకర్, అధిక



సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## పోలీసులకు పట్టుబడిన 856 కిలోల గంజాయి దగ్ధం





**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ యాంటీ నార్కోటిక్ విభాగం ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 19 కేసుల్లో పోలీసులకు పట్టుబడిన సుమారు 4కోట్ల 28లక్షలు27వేల రూపాయల విలువ గల 846 కిలోల 550 గ్రాముల గంజాయిని అమ్మవారి పేటలోని కాకతీయ మెడికల్ క్లీన్ సర్వీస్ లో డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ తో పాటు అడిషనల్ డీసీపీ రవి,ఏసీపీ డేవిడ్ రాజు సమక్షంలో గంజాయిని దగ్ధం చేశారు.

## ఇంటెలిజెన్స్ డిజి ని మర్యాదపూర్వకంగా కలిసిన సీపీ

**వరంగల్,అక్షిత బ్యూరో:**

మంగళవారం కాళేశ్వరంకు వెళ్తు వరంగల్ పోలీస్ కమిషనరేట్ అతిథి గృహంకు చేరుకున్న తెలంగాణ ఇంటెలిజెన్స్ డిజిపి శివధర్ రెడ్డిని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మర్యాద పూర్వకంగా కలుసు కొని మొక్కను అందజేశారు. అనంతరం ఇరువురు అధికారులు పలు విషయాలపై ముచ్చటించుకున్నారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# అంతటా దోపిడి అవుతున్న ఆమె శ్రమ

## సంపాదకీయం...

దేశంలోని తల్లులు రక్తలేమితో బాధపడుతున్నారు. నిజానికి కార్మిక రంగంలో వున్న మహిళల పట్ల చాలా నిర్లక్ష్యం కనిపిస్తున్నది. రైతు కూలీలు, బీడీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, చేనేత కార్మికులు, మత్స్యకార, పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న స్త్రీలపై జరిగిన పరిశోధనలో వారు రక్తలేమితో మధ్య వయస్సులోనే వంగిపోయి, కీళ్ళు అరిగిపోయి, ప్రభుత్వాల నుండి యాజమాన్యాల నుండి ఎటువంటి సహాయం లేక పిల్లలకు పాలు కూడా ఇవ్వలేని స్థితిలో జీవిస్తున్నారు. గర్భవతులుగా వున్నప్పుడు కూడా కూలికి వెళ్ళకపోతే జరగక మురికి వాడల్లో వుంటూ పౌష్టికాహారం లేక పచ్చళ్ళు తింటూ జీవిస్తున్నారు. వ్యవసాయ రంగంలోనైతే నడి ఎండల్లో నాట్లు వేయడం, పగిలిన కాళ్ళతో కూడా బురదలో దిగి కలుపు తీయడం, మధ్యాహ్ననికి కళ్ళు తిరిగి పడిపోతున్నా అటు పాలకులు గాని ఇటు భూస్వాములు గాని మజ్జిగ కూడా ఇవ్వని దయలేని ప్రభుత్వంలో అభాగ్యంగా జీవిస్తున్నారు. ముఖ్యంగా చేనేత రంగంలో వున్న స్త్రీలు రక్తలేమితో బాధ పడుతున్నట్లుగా సర్వేలు చెపుతున్నాయి. మహిళల శ్రమ దోపిడీ గురించి మహిళా మేధావులు వ్యథాపూరితమైన విషయాలను ప్రపంచం ముందుకు తెస్తున్నా పాలకులు పట్టించుకోవటం లేదు. మహిళలు ఇంటా బయటా చాకిరీ చేస్తున్నారు. కాని కోట్లాది మంది మహిళల కోట్లాది గంటల శ్రమకి ఆర్థిక విలువ లేదు. గుర్తింపు లేదు. ఎవరైనా గృహిణిని 'మీరేం పని చేస్తారు?' అంటే 'నేనేమీ చెయ్యను!' అంటుంది. రోజంతా తను చేసే పనిని 'పని' కాదు అని చెబుతుంది. ఆమె కుటుంబం కూడా ఆమె పని చెయ్యదు అని చెబుతుంది. విరామం లేకుండా ఇంట్లో




ఆమె చేసే చాకిరీకి ఎలాంటి విలువ లేదు. ఈ దేశంలో కోట్లాది మంది మహిళలు ప్రతి రోజూ చేసే పని అదృశ్యం అవుతుంది. కుటుంబానికే కాదు, ప్రభుత్వాలకూ కనబడదు. కొన్ని గణాంకాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా మహిళలు చేసే గృహ, సంరక్షణ శ్రమకు ఆర్థిక విలువ లెక్కించినట్లైతే అది కొన్ని బిలియన్ డాలర్ల విలువైనదిగా ఉంటుంది. అయినప్పటికీ ఈ శ్రమ ఎప్పుడూ ఆర్థిక లెక్కల్లోకి రాదు. దానికి కారణం తరతరాలుగా మహిళల శ్రమను సహజమైన బాధ్యతగా చూడడం. అంటే మహిళలు పుడుతూనే చీపుళ్ళు, చాటలు, గరిటెలు పట్టుకుని పుట్టినట్టు. ఇంటి పని మహిళలకు చాలా సహజమైనదనే ప్రచారం పితృస్వామ్య సమాజం చేసింది. భారత రాజ్యాంగం స్త్రీల కోసం, మహిళల రక్షణ కోసం వారి ఆర్థిక వెసులుబాటు కోసం, వారి విద్యాభివృద్ధి కోసం ఎన్నో చట్టాలు చేసింది. కాని చాలామంది కొడుకుతో సమానంగా కూతురుకి సమాన ఆస్తి ఇవ్వడంలేదు.

అందువల్ల వాళ్ళు నిర్భాగ్యులుగా జీవించాల్సి వస్తుంది. గ్రామాల్లో కొడుకుతో సమానంగా కూతుర్ని చదివించటం లేదు. చివరకు కార్పొరేట్ స్కూళ్లలో కొడుకులను, గవర్నమెంటు స్కూల్‌లో కూతుళ్లను చదివిస్తుంటారు. ఇప్పుడు పదవ తరగతి పాసయిన ఆడపిల్లల్ని ఇంటర్మీడియట్‌లో చేర్చటం లేదు. వందల మంది ఆడపిల్లలకి బాల్య వివాహాలు జరుగుతున్నాయి. వాళ్ళు ఇంటర్‌కి వెళితే, ఊరు దాటి వెళితే ప్రేమలో పడతారనే అపోహతో తల్లిదండ్రులే వారిని నిరోధిస్తున్నారు. నిజానికి మనుస్మృతి చదవకపోయినా ఆ భావజాలం మాత్రం తండ్రుల మీద, భర్తల మీద బలంగా వుంది. దళిత వాడల్లో తాగుడు ఎక్కువై తల్లిని, భార్యను నిందిస్తున్నారు. తాగుడు కోసం భార్యను కొట్టి డబ్బు తీసుకుంటున్నారు. ఇంట్లో పిల్లలు చదువుకొనే వాతావరణం లేకుండా చేస్తున్నారు. కొన్ని ఇళ్ళలో స్త్రీలు పొయ్యి మీద కుండ పెట్టలేని పరిస్థితి ఏర్పడుతుంది. మరొకవైపు వ్యవసాయంలో పని దినాలు బాగా తగ్గిపోయాయి. ఈ పరిస్థితుల్లో కార్పొరేటు సంస్థలు రొయ్యలు బాగు చేయటం కోసం రాత్రి పూట 11 గంటల నుండి స్త్రీలను ఆటోల్లో పనులకు తీసుకొని వెళ్తున్నారు. అందుకు వాళ్ళకు అనేక జబ్బులు వస్తున్నాయి. పిల్లలకు ఆలన పాలన చూడలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రభుత్వాలు వ్యవసాయ కూలీల జీవన వ్యవస్థలను ధ్వంసం చేస్తున్నాయి.

బడుగు వర్గాల్లోనే కాదు. అన్ని వ్యవస్థల్లోను స్త్రీలు పురుష పెత్తనం కింద నలిగిపోతున్నారు. ఇదే అదనుగా మత వ్యవస్థలు, పాలకులు మత కులోన్మాదాలను ప్రోత్సహిస్తున్నారు. మత క్షేత్రాలను సందర్శించే యాత్రలను ప్రోత్సహిస్తూ ఉత్పత్తి క్రమం నుండి ఆచార సాంప్రదాయాల్లోకి స్త్రీలను నెడుతున్నారు. నిజానికి ఇప్పుడు స్త్రీ మాతృత్వం మీద విపరీతమైన నిర్లక్ష్యం జరుగుతున్నది. ఎంతోమంది యువతులు ఉద్యోగాలు లేక, కట్న కానుకలు ఇవ్వలేక, పెళ్ళిళ్ళు గాక, ఒంటరి మహిళలుగా జీవిస్తున్నారు. ఇక భర్త చనిపోయిన, భర్తలు వలసలు పోయిన స్త్రీల మీద అరాచక శక్తులు దాడులు చేస్తున్నాయి. అసెంబ్లీలోనే వీటిపైన చర్చ జరుగుతుంది. ఒకపక్క గుట్కా, గంజాయి వంటి రకరకాల మత్తు పదార్థాలు, రకరకాల లిక్కర్లు ప్రతి వీధిలో దొరుకుతున్నాయి. ఇంటింటికి సరాఫరా చేసేవాళ్ళు కూడా ఉన్నారు. ఈ పరిస్థితుల్లో స్త్రీ మాతృత్వాన్ని, వ్యక్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం, విద్యా వ్యాపార, కార్మిక రంగాల్లో పనిచేస్తున్న స్త్రీలను శ్రమ దోపిడీ నుంచి రక్షించుకోవడం కోసం భారత రాజ్యాంగ స్ఫూర్తితో ఉద్యమించాల్సిన సందర్భం ఇది.

## ఎస్సి,ఎస్టీ అత్యాచార బాధితులకు పరిహారం,న్యాయం సకాలం లో అందించాలి కేసుల పై నిరంతర పర్యవేక్షణా జరగాలి

### .కలెక్టర్ డా,సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెస్ కమిటీ మీటింగ్ మంగళవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి , ఎస్సీ కార్పోరేషన్ అభివృద్ధి అధికారి భాగ్య లక్ష్మి ,ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మీటింగ్ సభ్యులు, సంబందిత అధికారులు పాల్గొని జిల్లాలో జరుగుతున్నా ఎస్సీ ఎస్‌టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, అత్యాచార కేసుల విషయంలో పరిహారం చెల్లింపు ఇతర సమస్యలపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పునరావృ తమవుతున్న సమస్యలను నా దృష్టికి తీసుకురావడం జరిగిందని, అట్టి విషయాలలో చొరవ తీసుకొని తగు న్యాయం చేయుటకు పోలీస్ శాఖ రెవెన్యూ, సంబంధిత శాఖలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. నష్ట పరిహారం విషయానికొస్తే ప్రభుత్వం నుంచి రావలసిన పెండిగ్ నిదుల కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపించామని, నిధులు మంజూరు అయిన వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల నష్ట పరిహారాన్ని చెల్లించగలమని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అనంతరం రాజీవ్ యువకిరణాలు అనే పథకంలో న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. మహంకాళి యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు హాస్టల్స్ మెరుగుపరిచే విధంగా పర్యవేక్షణ ఉండాలని, సివిల్స్ రైట్ డే రోజు న అన్ని శాఖల మండల అధికారులు పాల్గొనేలా చూడాలని కోరారు.ఈ సందర్భంగా పాలకుర్తి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీలో రాజకీయం ప్రమేయం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.భూక్య హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ తమరి ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూళ్లలో నాణ్యమైన పౌష్ఠిక ఆహారం అందించుటలో ప్రభుత్వ స్కూలు మెరుగుపడ్డాయని అందుకు జిల్లా కలెక్టర్ కి అభినందనలు తెలిపారు.నామిండ్ల చిన్న స్వామి మాట్లాడుతూ ఎనుమాముల మార్కెట్ పరిధిలో మిర్చి యార్డ్ నుం వెస్టజీ అంతయు కాల్చడం వలన చుట్టూ ఉన్న ప్రాంతాలు పొల్యూషన్ కి లోనై అనారోగ్య బారిన పడుతున్నారని అట్టి విషయంపై చొరవ తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, మామునూరు ఏసిపి తిరుపతి, నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంతోషి, సంబంధిత జిల్లా అధికారులు కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.



## ఇమేజ్,కు డ్యామేజ్ ప్రతిపక్షాలను సైతం ఏకం చేసిన వరంగల్ తూర్పు కాంగ్రెస్ కక్ష రాజకీయాలు

**వరంగల్, అక్షిత బ్యూరో**

చరిత్ర సృష్టిస్తున్న వరంగల్ తూర్పు కాంగ్రెస్ కక్ష రాజకీయాలు ప్రతిపక్షాలు సైతం మద్దతు తెలిపేంత ఇమేజ్ ఉన్న నాయకుడు నియోజకవర్గంలో కార్పొరేటర్ గుండేటి నరేందర్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు వ్యవహారం. కాంగ్రెస్ పార్టీలో చిలికిరిలికి గాలివానగా మారుతుంది. కొండా దంపతులు తెర వెనుక వుండి అక్రమ కేసు బనాయించారని 'గుండేటితో పాటు బిజెపి నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు,ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య ఆరోపించడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో కాంగ్రెస్లోని నేతలే కాకుండా బీఆర్ఎస్, బిజెపి నేతలు సైతం గుండేటికి మద్దతునివ్వడం గమనార్హం. దీంతో కొండా దంపతుల ప్రభావం మసకవారుతున్నట్లుగా రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. తాను ఎదుగుతున్న క్రమం లో ఓర్వలేకనే గుండేటి పై అక్రమ కేసు బనాయించి అరెస్ట్ చేయగానే కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ నేరుగా పోలీసు స్టేషన్ కు చేరడం పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన నేతలు ఆందోళనకు దిగడం పోలీసు అధికారుల పై తీవ్ర ఒత్తిడిని పెంచింది. 'గుండేటి అరెస్టు వ్యవహారం అద్యంతం ముందస్తు స్కెచ్ లో భాగంగానే జరిగిందని పార్టీ శ్రేణుల్లో చర్చ సాగుతుంది. ఈ కేసు వెనుక కొండా' దంప తులతో పాటు వారి ముఖ్య అనుచరుడు నవీన్ రాజ్ వున్నాడనే చర్చ బహిరంగంగానే జరగడం విశేషం, బీఆర్ఎస్ లో వున్న 'గుండేటి' నాటి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తో విభేదాలతో శాసనసభ ఎన్నికలకు ముందే బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్లో చేరారు. మంత్రి కొండా సురేఖ కోసం పని చేశారు. ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యాక కొండా' వంపతులు 'గుండేటి'ని పక్కనపెట్టడంతో ఆయన తీవ్ర మనస్తాపానికి గురయ్యారు రాజకీయాల్లో ముందు వుండి పని చేసిన నేతలను కాదని, కొండా దంపతులు నవీన్.రాజ్ ద్వారానే అన్ని పనులు చేయాలనే తలంపుతో వుండడడం పార్టీ సీనియర్ నేతలకు, కార్పొరేటర్లకు రుచించడం లేదు. 'గుండేటిని పక్కన పెట్టాక 'తూర్పు'లో 'కొండా' దంపతులకు, పార్టీ నేతలు, కార్పొరేటర్ల మధ్య సమన్వయం మరింత చెడింది. తాజాగా కార్పొరేటర్ గుండేటి నరేందర్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం కుట్రపూరితంగానే పలుపుడు కాంగ్రెస్ నేతరే బహిరంగంగా ఆరోపించడం గమనార్హం. ఈ పరిణామాలన్నీ కొండా దంపతులకు ఇబ్బందికరంగా మారాయి పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన మంత్రి సురేఖ కంటే నేను 'గుండేటికి ఆ సామాజికవర్గంలో సానుభూతి, మద్దతు పెరగడం గమనార్హం.

కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు అందుబాటులో లేక పౌవడం తో ఒంటరవుతున్న కొండా వర్గం

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కొండా' దంపతులు ఒంటరవుతున్న సందర్భాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. నియోజకవర్గంలో ఎక్కువ సమయం గడుపకపోవడం, పార్టీ శ్రేణులకు, నేతలకు అందుబాటులో లేకుండా ఉండడం అనధికారికంగా ఉన్న వ్యక్తుల ద్వారా తూర్పు రాజకీయాలు నడిపిస్తుండడం కార్యకర్తలకు నియోజక వర్గ ప్రజలకు తలనొప్పిగా మారిందని సమాచారం.





### రోజూ రోజుకు పెరుగుతున్న ఆరోపణలతో

తూర్పు' కాంగ్రెస్ కేసుల గందరగోళం ఒంటరవుతున్న 'కొండా దంపతులు అందుబాటులో వుండకపోవడం కారణాలు కాగా, వారికి వ్యతిరేకంగా వున్న వారిపై కేసులు పెట్టిస్తుండడం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఒకవైపు మంత్రి కొండా సురేఖ నోటి దురుసుతనంతో అటు ప్రభుత్వం, ఇటు పార్టీ ఇరుకునపడుతున్న పరిస్థితులుంటే సొంత నియోజకవర్గంలో పార్టీలోని సీనియర్లు, కార్పొరేటర్లతో సమన్వయం చేసుకోకపోవడం, అణిచివేసే చర్యలు చేపడుతుండడంతో పార్టీలో గందరగోళం నెలకొంది.

### తూర్పు లో ప్రతిపక్షాలను సైతం ఏకం చేసిన కొండా దంపతులు

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కొండా దంపతులకు వ్యతిరేకులంతా ఏకతాటిపైకి వచ్చినట్లు కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, డీసీసీ అధక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలు గుండేటికి మద్దతుగా నిలిచారు. చివరకు బీఆర్ఎస్,బిజేపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్,ఎర్రబెల్లి ప్రదీప్ రావు,పార్టీలకు అతీతంగా పద్మశాలి సామాజికవర్గం పైతం 'గుండేటి'తో విభేదాలున్నా ఈ అరెస్టును ఖండించడం గమనార్హం. టీపీసీసీకి ఫిర్యాదులు చేయడం పై సర్వత్ర చర్చ మొదలయింది.కార్పొరేటర్ గుండేటి నరేందరుమార్ పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు, అరెస్టు నేపథ్యంలో కాంగ్రెస్లోని కీలక నేతలు టీపీసీసీకి కొండా దంపతులు, వారి ప్రధాన అనుచరుడు నవీన్జ పై ఫిర్యాదు చేసినట్లు విశ్వ సనీయంగా తెలిసింది. ఈ పరిణామాలపై టీపీసీసీ కొండా' దంపతుల నుండి వివరణ కోరుతుందన్న చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతుంది. ఏదేమైనా కాంగ్రెస్లో అంతర్గత కుమ్ములాటలు ప్రతిపక్షాల మద్దతు కూడా కూడా గట్టేలా తయారయ్యాయి ఇది రాజకీయ చరిత్రలోనే చర్చనీయాంశంగా మారింది.దీని పై కాంగ్రెస్ లోని గుండెటి మద్దతు దారులు కొన్ని సాక్ష్యాలు ఆధారాలతో పోలీసు ఉన్నతోకారులను కలిసి దీని వెనుక సూత్రధారులను గతం లో అక్రమంగా బనాయించిన కేసులను గురించి పూర్తి విచారణ చేసేలా అధిష్టానం,అధికార గానాన్ని కోరినట్లు సమాచారం.పరిస్థితులు చక్కబడి తూర్పు ప్రజల పౌర సేవలు గాడిలో పడేనా ఈ కుమ్ములాటలు తో పుణ్య కాలం గడిచినా...

# ఆట



## తప్పుడు వార్తలను ఎలా ప్రచారం చేస్తున్నారు

### వైరల్ ఫొటోపై ప్రీతి జింటా ఆగ్రహం

**అక్షిత ప్రతినిధి :**

వైభవ్ సూర్య వంశీ.. ప్రస్తుతం భారత క్రికెట్‌లో ఈ 14 ఏళ్ల యంగ్ క్రికెటర్ పేరు బాగా వినిపిస్తోంది. ఈ ప్లేయర్ దూకుడు చూస్తుంటే త్వరలోనే భారత జట్టులోకి రావచ్చునని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయితే ఇంతలోనే వైభవ్ గురించి ఒక తప్పుడు వార్త సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఇదే విషయంలో బాలీవుడ్ నటి, పంజాబ్ కింగ్స్ కో ఓనర్ ప్రీతి జింటా పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ తర్వాత, వైభవ్ సూర్యవంశీ ఫోటో ఒకటి సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. ఈ ఫొటోల్లో వైభవ్ ను ప్రీతి జింటా హగ్ చేసుకున్నట్లు చూపించారు. దీంతో కొందరు నెటిజన్లు ప్రీతి జింటాపై విమర్శల వర్షం కురిపించారు. సోషల్ మీడియా వేదికగా ట్రోల్స్ చేశారు. అంతేకాకుండా 14 ఏళ్ల ఆటగాడికి అలా హగ్ ఇవ్వడం ఏంటని కొన్ని వెబ్ సైట్లు కూడా నెగెటివ్ కథనాలు ప్రచరించాయి. తాజాగా ఇదే విషయంపై ప్రీతి జింటా స్పందించారు. ఈ ఫోటోలు పూర్తిగా ఫేక్ అని, వార్తా ఛానెళ్లు కూడా ఇలాంటి తప్పుడు చిత్రాలను ప్రసారం చేయడమేంటని ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది.'ఇది మార్ఫింగ్ చేసిన ఫోటో. తప్పుడు వార్తలను ఎలా ప్రచారం చేస్తున్నారు. ఆఖరి న్యూస్ ఛానెల్స్ కూడా మార్ఫింగ్ చేసిన చిత్రాలను ఉపయోగించి వాటిని వార్తలుగా చూపిస్తున్నాయి. వీటిని చూసి నేను ఆశ్చర్యపోయాను' అని ఎక్స్ (ట్విట్టర్) లో రాసుకొచ్చింది ప్రీతి జింటా. దీంతో ఈ వైరల్ ఫొటోపై ప్రీతి జింటా స్వయంగా స్పందించింది.నిజం చెప్పాలంటే మే 17న రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్ తర్వాత పంజాబ్ కింగ్స్ యజమాని ప్రీతి జింటా వైభవ్ సూర్యవంశీని కలిసింది. అక్కడ వారిద్దరూ జస్ట్ కరచాలనం చేసుకుని మాట్లాడుకున్నారంతే. అంతే కానీ ప్రీతి జింటా వైభవ్‌ను హగ్ చేసుకోలేదు. కానీ కొందరు నెటిజన్లు వారిపై మార్ఫింగ ఫొటోలు క్రియేట్ చేసి నెట్టింట వైరల్ చేశారు.

# నరేంద్ర మోడీ స్టేడియంలో ఫైనల్


## ఐపీఎల్ 2025 ఫైనల్ వేదిక ఖరారు

**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ 2025 లీగ్ స్టేజ్ దాదాపు ముగియవచ్చింది. మూడు జట్లు ప్లే ఆఫ్స్ చేరగా, మరో స్థానం కోసం ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్‌టీ పడుతున్నాయి. ఈ సమయంలో ఐపీఎల్ ఫైనల్ కు సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌కు వేదికగా మారింది. జూన్ 3న జరగనున్న ఐపీఎల్ 2025 ఫైనల్ మ్యాచ్‌ను అహ్మదాబాద్ మోదీ మోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు.బీసీసీఐ మంగళవారం సుదీర్ఘంగా సమావేశం అయిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. చండీగఢ్ ముల్లాన్‌పూర్ స్టేడియంలో ఈ ఐపీఎల్ మొదటి క్వాలిఫైయర్ మ్యాచ్, ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతాయి. ఐపీఎల్ 2025 మొదటి క్వాలిఫైయర్ మ్యాచ్ మే 29న జరగనుంది. అయితే బెంగళూరులో భారీ వర్షాల కారణంగా వేదికను మార్చారు. మే 29న క్వాలిఫయర్ 1, మే 30న ఎలిమినేటర్ మ్యాచ్‌లకు ముల్లాన్‌పూర్ స్టేడియం వేదికగా మారింది. జూన్ 1న క్వాలిఫయర్ 2, జూన్ 3న జరగనున్న ఫైనల్ మ్యాచ్‌లకు అహ్మదాబాద్ లోని మోదీ స్టేడియం వేదికగా మారింది.. ఇటీవల ఐపీఎల్ తిరిగి ప్రారంభించిన తర్వాత మొత్తం 17 మ్యాచ్‌లు జరుగుతాయి.వర్షం కారణంగా మే 23న సన్‌రైజర్స్, ఆర్సీబీల మధ్య బెంగళూరులో జరగాల్సిన మ్యాచ్‌ను లక్నోకు మార్చారు. మే 27న ఆర్సీబీ, లక్నో సూపర్ జెయింట్లు జట్లు



లక్నో వేదికగా తలపడనున్నాయి. దాంతో %ూ=ూ% మ్యాచ్‌ను లక్నో వేదికకు తరలించారు.మే 8వ తేదీన భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతల కారణంగా ధర్మశాలలో మధ్యలోనే నిలిపివేసిన మ్యాచ్‌ను మే 24న నిర్వహించనున్నారు. జైపూర్ వేదికగా పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనున్నాయని బీసీసీఐ ఇటీవల ప్రకటించింది.దేశంలో వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున, మ్యాచ్ నిర్వహణకు అనుకూల వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ ఐపీఎల్ వేదికలను ఎంపిక చేస్తోంది. అందువల్ల ఫైనల్ మ్యాచ్ నిర్వహణకు అహ్మదాబాద్ లోని మోదీ స్టేడియాన్ని వేదికగా ఎంపిక చేసినట్లు సమాచారం. దక్షిణాదిన హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలలో ఐపీఎల్ ఫైనల్ నిర్వహించే అవకాశం లేదు. నైరుతి రుతుపవనాలు ఒకట్రెండు రోజుల్లో కేరళను తాకనున్నాయి. అనంతరం నాలుగైదు రోజులలో ఆంధ్రప్రదేశ్‌ను తాకనున్నాయి. ఆపై తెలంగాణలో సైతం రుతుపవనాలు వ్యాపించనున్నాయి.




# సుప్రీంలో టెల్కోలకు షాక్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

సుప్రీం కోర్టులో టెలికాం సంస్థలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సర్దుబాటు చేసిన స్థూల ఆదాయం (ఏజీఆర్) బకాయిలను రద్దు చేయాలని వొడాఫోన్ ఐడియా, భారతీ ఎయిర్‌టెల్, టాటా టెలీసర్వీసెస్ దాఖలు చేసిన పిటిషన్లను సోమవారం అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. జేబీ పర్దివాలా, ఆర్ మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం.. టెల్కోల అభ్యర్థనలను తోసిపుచ్చుతూ అదంతా ఏమీ కుదరదని తేల్చిచెప్పింది. ఈ క్రమంలోనే ఈ పిటిషన్లను భారీ తప్పిదంగా అభివర్ణిస్తూ ఒకింత ఘాటుగా టెలికాం కంపెనీలను న్యాయమూర్తులు మందలించడం గమనార్హం.

## ఇది సరికాదు

'ఇలాంటి పిటిషన్లు మా ముందుకు రావడంపై మేము నిజంగా దిగ్భ్రాంతికి గురయ్యాం. ఈ అభ్యర్థనలు మమ్మల్ని ఎంతో అసౌకర్యానికి లోనుచేశాయి. ముఖ్యంగా ఓ బహుళజాతి సంస్థ (వొడాఫోన్) నుంచి ఈ తరహా పిటిషన్ వస్తుందని మేము అస్సలు ఊహించలేదు. దీన్ని మేము కొట్టివేస్తున్నాం' అంటూ వొడాఫోన్ తరఫున ఈ కేసులో వాదిస్తున్న సీనియర్ న్యాయవాది ముకుల్ రోహ్తగీతో సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అంతేగాక ఈ అంశంలో టెలికాం సంస్థలకు సహాయం చేసేలా ప్రభుత్వానికి ఏ రకంగా అడ్డు రాబోమని కూడా స్పష్టం చేసింది. నిజానికి జూలైదాకా ఈ కేసును వాయిదా వేయాలని రోహ్తగీ విచారణ సందర్భంగా కోర్టును కోరారు.అయితే అందుకు కారణాన్ని కోర్టు చెప్పాలనడంతో.. ఈ సమస్యకు పరిష్కారం కోసం కోర్టు వెలుపల ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ, వొడాఫోన్ ఐడియాలో దాదాపు 50 శాతం భారత ప్రభుత్వానికి వాటా ఉన్న విషయాన్ని గుర్తుచేశారు. దీంతో 'ఒకవేళ ప్రభుత్వం మీకు సాయం చేయాలనుకుంటే చేసుకోవచ్చు. అందుకు మేము అడ్డురాము. కాబట్టి ఇక ఈ కేసులో వాయిదాలకు తావులేదు' అంటూ అన్ని పిటిషన్లను ధర్మాసనం కొట్టివేసింది. చివరకు పిటిషన్ ఉపసంహరణకూ అంగీకరించలేదు. కాగా, 2021 జూలైలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు వల్ల ఈ విషయంలో సాయానికి కేంద్ర ప్రభుత్వానికి వీల్లేకుండాపోతున్నదని రోహ్తగీ వాదించారు. అయినప్పటికీ ఫలితం లేకపోయింది. ఏజీఆర్ బకాయిల లెక్కింపులో లోపాలున్నాయని, వాటిని సరిచేసేందుకు అవకాశమివ్వాలని టెల్కోలు కోరగా.. 2021 జూలై 23న సుప్రీం కోర్టు తోసిపుచ్చిన విషయం తెలిసిందే.

## షేర్ విలువ ఢమాల్

సుప్రీం తీర్పుతో స్టాక్ మార్కెట్లలో వొడాఫోన్ ఐడియా షేర్ విలువ తీవ్రంగా నష్టపోయింది. పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయి టెలికాం కార్యకలాపాలను భారంగా నడుపుతున్న వొడాఫోన్ ఐడియాకు ఏజీఆర్ బకాయిల విషయంలో కూడా ఊరట లభించకపోవడంతో మదుపరులు అమ్మకాలకు దిగారు. ఈ క్రమంలోనే ఈ ఒక్కరోజే 8.41 శాతం మేర సంస్థ షేర్ విలువ దిగజారింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో రూ.6.75గా ఉన్నది. ఒకానొక దశలోనైతే 12 శాతం నష్టపోవడం గమనార్హం.ఎయిర్‌టెల్ షేర్ విలువ కూడా స్వల్పంగా 0.14 శాతం లాభానికే పరిమితమైంది. కాగా, ప్రభుత్వం తమకు సాయం చేయకపోతే ఇక ఎంతోకాలం టెలికాం సేవలను నడుపలేమని ఇటీవలే వొడాఫోన్ ఐడియా హెచ్చరించిన విషయం తెలిసిందే. పైగా తమ కంపెనీలో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉన్నదని, ఒకవేళ తాము దివాలా తీస్తే.. సదరు వాటా విలువ సున్నాగా మారిపోతుందని స్పష్టం చేసింది. అంతేగాక ఇప్పటికే ఈక్విటీలోకి మారిన రూ.1.18 లక్షల కోట్ల స్పెక్ట్రమ్ బకాయిలు వసూలుకావన్నది. కాబట్టి తమకు సాయం చేయాల్సిందేనని ఒక రకంగా మోదీ సర్కారును వొడాఫోన్ ఐడియా హెచ్చరించడం గమనార్హం. వొడాఫోన్, ఎయిర్‌టెల్, టాటా టెలీ పిటిషన్లను కొట్టివేసిన అత్యున్నత న్యాయస్థానం

## ఇదీ సంగతి..

వొడాఫోన్ ఏజీఆర్ బకాయిలు దాదాపు రూ.30,000 కోట్లుగా ఉన్నాయి. వీటిలో వడ్డీ, జరిమానా, వడ్డీపై జరిమానా వంటివి ఉన్నాయి. ఇక ప్రస్తుతం సుప్రీంలో వేసిన పిటిషన్ గతంలో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సమీక్షించాలని కాదు. ఈ బకాయిల రద్దు కోసం మాత్రమే. అయితే బకాయిలు చెల్లించడానికి సంబంధించిన వాయిదాల కాలానికి సైతం వడ్డీ చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం పట్టుబట్టకుండా చొరవ తీసుకోవాలని సుప్రీంను ఈ పిటిషన్‌లో వొడాఫోన్ కోరింది. కానీ ఇవేవీ నెరవేరలేదు. ఇక దేశంలో ఉన్న మూడు ప్రైవేట్ రంగ టెలికాం సంస్థల్లో వొడాఫోన్ ఐడియా కూడా ఒకటి. మొత్తం మార్కెట్‌లో 18 శాతం వాటా దీనిదే. మరోవైపు భారతీ ఎయిర్‌టెల్ అనుబంధ సంస్థ భారతీ హెక్సా.. వడ్డీ, జరిమానాలకు సంబంధించి రూ.34,745 కోట్లను రద్దు చేయాలని సుప్రీంను తమ పిటిషన్‌లో అభ్యర్థించింది.2020 సెప్టెంబర్ 1న ఏజీఆర్ బకాయిలకు సంబంధించి అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు యావత్తు భారతీయ టెలికాం రంగాన్నే ఆర్థికంగా కుదిపేసిందని కూడా పేర్కొన్నది. అయినప్పటికీ కోర్టు తీర్పును సవాల్ చేయలేదని గుర్తుచేస్తూ.. వడ్డీలు, జరిమానాల నుంచి ఊరట కల్పించాలని మాత్రమే కోరుతున్నట్టు వివరించింది. అయినా ఫలితం లేకపోయింది. టెలికాం శాఖకు చెల్లించాల్సిన మొత్తం రూ.93,520 కోట్ల ఏజీఆర్ బకాయిల్లో 10 శాతం 2021 మార్చి 31కల్లా టెలికాం సంస్థలు చెల్లించాలని, 2031 మార్చి 31లోగా ఆ మిగతా 90 శాతం బకాయిలను వార్షిక వాయిదాలుగా చెల్లించాలని 2020 సెప్టెంబర్‌లో సుప్రీం తీర్పునిచ్చిన సంగతి విదితమే.




# బిజినెస్..

## హెూండా రెబల్ 500 బైక్ ధర రూ.5.12 లక్షలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ హెూండా..మరో స్పోర్ట్ బైకును పరిచయం చేసింది. రెబల్ 500 క్రూజర్ పేరుతో విడుదల చేసిన ఈ బైకు ధర రూ.5.12 లక్షలుగా నిర్ణయించింది. 471 సీసీ ఇంజిన్‌తో తయారైన ఈ బైకు ట్విన్ ఇంజిన్, ఆరు గేర్‌బాక్స్, ఎల్‌సీడీ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ వంటి ఫీచర్స్ ఉన్నాయి.ఈ బైకును బుకింగ్ చేసుకున్న వారికి వచ్చే నెల చివరి నుంచి డెలివరి చేయనున్నట్టు ప్రకటించింది. ఈ బైకు గురుగ్రామ్, ముంబై, బెంగళూరులలో ఉన్న బిగ్‌వింగ్ డీలర్‌షిప్‌ల్లో మాత్రమే లభించనున్నది.



# డిస్పెన్సరీనీ ఆసుపత్రి స్థాయికి పెంచాలి





**మిర్యాలగూడ, మే 20 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ ఈఎస్ఐ డిస్పెన్సరీనీ ఆసుపత్రి స్థాయికి పెంచాలని, భవనం నిర్మించాలని కోరుతూ బిఆర్ఎస్వి కార్మిక సంఘాలు మంగళవారం డిస్పెన్సరీ ముందు ధర్నా చేసి వైద్యాధికారి డాక్టర్ నాగేందర్ చీదల్లకు వినతిపత్రం సమర్పించారు. మిర్యాలగూడ ఈఎస్ఐ డిస్పెన్సరీ అక్టోబర్ 23, 2013 న స్థాపించబడినది ఆనాడు కేవలం 5000 కార్డులతో మొదలై పరిసరాల్లో సిమెంట్ ఫ్యాక్టరీలు రైస్ ఇండస్ట్రీస్, ఇతర ఇండస్ట్రియల్, షాపింగ్ మాల్స్ దినదిన అభివృద్ధి చెంది మిర్యాలగూడలో నేడు ఈఎస్ఐ కార్డ్ హోల్డర్ కార్మికుల సంఖ్య 50వేల వరకు చేశాయన్నారు. మిర్యాలగూడ ఈఎస్ఐ డిస్పెన్సరీ వరంగల్ జాయింట్ డైరెక్టర్ ఆధీనంలో ఉండటంతో ఈఎస్ఐ అవసరమైన మెడిసిన్స్ జాయింట్ డైరెక్టర్ ఆదేశాలతో అందించబడుతున్నాయన్నారు. గత సంవత్సర కాలం నుంచి ప్యానల్ హాస్పిటల్స్ కి రెన్యువల్ చేయక పానెల్ హాస్పిటల్ అందుబాటులోకి రావటం లేదన్నారు. దీంతో హాలియా, సూర్యాపేట, దామరచర్ల లో ఉన్న ప్యానల్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో పనిచేసే కార్మికులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. చిన్నచిన్న వైద్య అవసరాలకు కూడా సూర్యాపేట, హాలియా, సాగర్, దేవరకొండ సుదూర ప్రాంతాల నుంచి మిర్యాలగూడ డిస్పెన్సరీకి వచ్చి చికిత్స చేయించుకుని మందులు తీసుకొని వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. మరి ఈఎస్ఐ డిస్పెన్సరీలో గత 8 నెలల నుండి కనీస గ్యాస్, బిపి, షుగర్ మందులు కూడా అందుబాటులో లేక చాలామంది కార్మికులు అందుబాటులో లేని మందులను బయట డబ్బులు పెట్టి కొనుక్కునే పరిస్థితి ఏర్పడి చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఐపీ హాస్పిటల్లో వారు ఎమర్జెన్సీ సమయంలో వెళితే వారు చిన్నచిన్న సర్జరీలకు కూడా టెస్టుల పేరుతో అవసరమైన సర్జరీలకు వేల రూపాయలు ఫీజులు దండుకుంటున్నారు. ఇలా కార్మికుడు అన్ని రకాలుగా కేంద్ర ప్రభుత్వానికి డబ్బులు చెల్లించి ఈఎస్ఐ సదుపాయాలున్న ఐపీ, ఒపీ హాస్పిటల్లకు వెళ్తే అక్కడ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల కార్మికులు మానసికంగా ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. 50 వేల ఈఎస్ఐ కార్డులున్న మిర్యాలగూడ ఈఎస్ఐ డిస్పెన్సరిని డయాగ్నస్టిస్ సెంటర్ గా మార్చాలన్నారు. సుదూర ప్రాంతాల వారికి ఆయా ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న మంచి హాస్పిటల్లను ఈఎస్ఐ పానెల్ హాస్పిటల్ లుగా అవకాశం కల్పించాలన్నారు. ఈఎస్ఐ ఐపి హాస్పిటల్లలో ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు కల్పిస్తున్న క్యాష్ లెస్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మొహమ్మద్ నాజర్ అలీ మీర్జా, రైస్ మిల్లర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పట్టెం శ్రీనివాస్, సెక్రటరీ అహ్మద్ పాషా, హెచ్ఆర్పిడబ్లుఎఓ జిల్లా ఉపాధ్యక్షులు నజీర్, దశరథ, లక్ష్మీనారాయణ, మహమూద్, సుధాకర్, భూపతిరావు, వెంకట్రావు, నాగరాజు, లక్ష్మణ్, రైస్ మిల్ డ్రైవర్స్, వర్కర్స్ పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం

## అండెం యాదయ్య గౌడ్



**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరం అనిఆగామోత్కూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అండె యాదయ్య గౌడ్ అన్నారు. మాడ్గులపల్లి మండలం ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన బొల్లెపల్లి సైదులు,బంటు లక్ష్మణ్ లు ఇటీవల అనారోగ్యానికి గురై ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం స్థానిక నాయకులద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొన్నారు.మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బొల్లెపల్లి సైదులు రూ. 52,000, బంటు లక్ష్మణ్ రూ. 42,000 మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను మంగళవారం లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి అయన పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపతి ఉషయ్య, బొడ్డు రమేష్,డా.లక్ష్మణ్, పతాని వెంకన్న, బొల్లెపల్లి రాజు , చిత్తలూరి నాగయ్య , భూపతి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# క్వారీలో రాళ్లుకూలి ఐదుగురు కూలీల దుర్మరణం

చెన్నై, తమిళనాడు లోని శివగంగ జిల్లా మల్లకొట్టాయ్ లోని ఓ ప్రైవేట్ రాళ్ల క్వారీలో మంగళవారం అకస్మాత్తుగా రాళ్లు కూలి ఐదుగురు మృతి చెందారు. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మృతులు మురుగనందం, ఆరుముగం, గణేశన్, ఆండిచామి, తమిళనాడుకు చెందిన వారు కాగా, హర్షిత్ ఒడిసాకు చెందిన వాడు. గాయపడిన వారిని మదురై ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మృతుల కుటు-ంబాలకు రూ. 4 లక్షల వంతున, గాయపడిన వారికి రూ. లక్ష వంతున తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. శిథిలాల్లో ఇరుక్కున్న మృతదేహాలను పోలీసులు, ఫైర్, సహాయ బృందాలు బయటకు తీశారు.

# ఇద్దరు కరుడు కట్టిన నేరస్తులు అరెస్ట్..

## 15 లక్షల విలువ చేసే ఆభరణాలు రికవరీ.. నిందితులను రిమాండ్ కు తరలించిన పోలీస్ లు..







**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కరుడుకట్టిన పాత నేరస్తులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది,దుండిగల్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన మేడ్చెల్ ఏసీపీ సిహెచ్ శంకర్ రెడ్డి ఆయన తెలిపిన వివరాల ప్రకారం సూరారం కాలనీ దయానంద్ నగర్ కు చెందిన దారంగుల హరి బాబు(20) వృత్తిరీత్యా కూలీ,సూరారం కాలనీ సాయి బాబా నగర్ కు చెందిన తన్నీరు సూర్య(20)వృత్తిరీత్యా కూలీ పలు దొంగతనాలు కేసుల్లో ఇద్దరు కరుడుకట్టిన నేరస్తులు,జల్సాలకు అలవాటు పడ్డ వీరు ఎవరు లేని ఇళ్లను టార్గెట్ చేసి వరుస దొంతనాలకు పాల్పడేవారు,ఇరువురిపై దుండిగల్, జీడిమెట్ల,బాచుపల్లి,కూకట్పల్లి,సూరారం, మేడిపల్లి,నర్సాపూర్,అల్లపూర్ పోలీస్ స్టేషన్ లలో ఇప్పటికె పలు కేసులు నమోదయ్యాయన్నారు,ఏ2 తన్నీరు సూర్య సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ డి పి ఎస్,దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మర్డర్ కేస్,రేప్ కేసులో నిందితుడు,ఏ1 దారంగుల హరిబాబు ఓ కేసు విషయంలో మార్చి నెలలో అరెస్ట్ అయి ఏప్రిల్ నెలలో జైల్ నుండు బెయిల్ పై విడుదల అయ్యాడు,వీరిపై నిఘా పెట్టినట్టు తెలిపారు,ఈ క్రమంలో ఈ నెల 20న సూరారం కాలనీ లో ఇళ్లల్లో చోరీ చేసేందుకు ప్రయత్నిస్తుండగా విశ్వసనీయ సమాచారంతో సీసీఎస్,సూరారం,దుండిగల్ పోలీస్ లు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి పట్టుకొని విచారంచగా నేరాలు ఒప్పుకున్నట్లు తెలిపారు,వారి వద్ద నుండి 15 లక్షల విలువచేసే బంగారు,వెండి ఆభరణాలు,మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నామన్నారు,ఇరువురిని రిమాండ్ కు తరలుస్తున్నట్లు తెలిపాడు,చాక చక్యంగా వ్యవహరించి నిందితులను అరెస్ట్ చేసిన అధికారులను ఆయన అభినందించారు...

# శిక్షణతో ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాలు పెంచుకోవాలి





## డైట్ ప్రిన్సిపాల్ నరసింహా

**మిర్యాలగూడ, మే 20 అక్షిత ప్రతినిధి :**

వృత్తి నైపుణ్యాలు మెరుగుపరుచుకునేందుకు వేసవి సెలవుల్లో ఐదు రోజులపాటు ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ ఏర్పాటు చేశామని నల్లగొండ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)ప్రిన్సిపల్ కె.నరసింహ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని పరిశీలించారు. పాఠశాల పునః ప్రారంభం నాటికి ఉపాధ్యాయులు ఆధునిక బోధన పద్ధతులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండే విధంగా శిక్షణ దోహదపడుతుందన్నారు. పాఠ్యపుస్తకాలు, డిజిటల్ బోధన, కృత్రిమ మేధా ఉపయోగాలపై కూడా శిక్షణ అందించనున్నామని ఉపాధ్యాయులందరూ సక్రమంగా హాజరై శిక్షణను వినియోగించుకొని పనితీరు మెరుగు పరచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓలు ఎం.బాలాజీనాయక్, ఆర్ వరలక్ష్మి, రిసోర్స్ పర్సన్స్ గోవర్ధన్ రెడ్డి, భాస్కర్, చంద్రశేఖర్, ఆశాలత పాల్గొన్నారు.

# తాత ప్రవీణ్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని...!!!. జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ కి వినతి పత్రం... కేజీ కేఎస్...

**జనగామ, అక్షర ప్రతినిధి:**

జనగామ జిల్లా పసురమడ్ల గ్రామంలో కల్లుగీత వృత్తిని నమ్ముకొని 240 కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారు. వీరి పైన హైదరాబాద్ కు చెందిన తాత ప్రవీణ్ కల్లు గీత కార్మికుల పైన వేధింపు పద్ధతులను మానుకోవాలని...తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య డిమాండ్ చేశారు... మాట్లాడుతూ... జనగామ మండలం పసరమడ్ల గ్రామంలో కల్లుగీత వృత్తిని నమ్ముకొని 240 కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్న... వీరిలో 63 మందికి ఆబ్కారి శాఖ జారీ చేసిన లైసెన్స్ గుర్తింపు కార్డులు కలిగి ఉన్నారు. గత కొంతకాలంగా తాత ప్రవీణ్, తండ్రీ కుమారస్వామి కడారి శివకుమార్ తండ్రి ,అంజయ్య వారి ఇద్దరి మధ్య భూమి సర్వే నంబర్ 126 లో గేట్ల తగాదాలు నడుస్తున్నాయి. ఈ పంచాయతీలో దూడల రాజు కళ్లెపు భాను కళ్లెపు మధు దూడల సంతోష్ కడారి శివకుమార్ కు అనుకూలంగా కోర్టులో సాక్ష్యం చెప్పారని తనకు అనుకూలంగా సాక్ష్యం చెప్పలేదని తాత ప్రవీణ్ మనసులో పెట్టుకొని గీత కార్మికులను లక్ష్యంగా చేసుకొని వృత్తిని దెబ్బతీయడం కోసం తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడు. గీత కార్మికులను వేధింపులకు గురి చేసే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం సభ్యులు కుర్రముల సిద్దయ్య గౌడు, కూరేముల పరశు రాములు గౌడు, రాంపల్లి మైసగౌడ్, కుర్రంల శ్రీనివాస్ గౌడు, సుదగాని ఆంజనేయులు గౌడు, కుర్రంల చంద్రమౌళి గౌడు, తాండూరు ఆంజనేయులు గౌడు, కుర్రంల ఆంజనేయులు గౌడు, దూడల మైసగౌడ్, దూడల శ్రీధర్ గౌడు, దూడల రాజు గౌడ్, కుర్రముల శీను గౌడ్, కుర్రంల నాగభూషణం గౌడ్, మదనగిరి శంకర్ గౌడ్, కుర్రంల చిన్న రాములు గౌడ్, కన్నా పవన్ గౌడ్, కొర్రెముల కృష్ణ గౌడ్, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కుట్రపూరితంగా నోటీసులు

## కేసీఆర్‌కు నోటీసులపై కవిత

**హైదరాబాద్, అక్షర ప్రతినిధి:**

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నుంచి నోటీసులు జారీ అయిన నేపథ్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. ఈ నోటీ-సులను ఖండిస్తూ ఆమె తన అధికారిక సోషల్ మీడియా ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా ఆమె, ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ప్రజానాయకుడు కేసీఆర్ కి రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు... కాంగ్రెస్ కమిషన్ అని మరోసారి తేటతెల్లమైందని అన్నారు. కాళేశ్వరం ప్రజా ప్రయోజనాల కోసం నిర్మించిన బృహత్ ప్రాజెక్టు. తెలంగాణ ప్రజల తరతరాల దాహార్తిని తీర్చడానికి, తెలంగాణ పొలాల్లోకి గోదావరి నీళ్లను గళగళా తరలించడానికి కట్టిన ప్రాజెక్టు. తాను కలలు గన్న తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా తీర్చిదిద్దడానికి కేసీఆర్ గారు కట్టిన ప్రాజెక్టే కాళేశ్వరం అంటూ తెలిపారు. ఇది రాజకీయ కక్షతో, కుట్రతో ఇచ్చిన ఈ నోటీ-సులు, వేసిన కమిషన్లు కాలక్రమంలో తప్పకుండా న్యాయాన్ని గెలిపిస్తాయి. నిజాలన్నీ బయటకు వస్తాయని, రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు-నాట్లు- ఆమె రాసుకొచ్చారు. చూడాలి మరి నేడు జారీ అయినా నోటీ-సులకు ఎలాంటి సమాధానాలు ఇవ్వబోతున్నారో నాయకులు. ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ప్రజానాయకుడు కేసీఆర్ గారికి రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు- చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీ-సులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.

# చార్మినార్ అగ్నిప్రమాద ఘటన


## క్లూస్ టీమ్ అధికారుల విచారణ పూర్తి

**హైదరాబాద్, అక్షర ప్రతినిధి:**

చార్మినార్ గుల్జార్‌హౌస్ సమీపంలోని ఓ భవనంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై క్లూస్ టీమ్ అధికారుల విచారణ పూర్తయింది. ఇంటి లోపలికి వెళ్లి క్లూస్ టీమ్ ఘటనా స్థలాన్ని పరిశీలించింది. గోడలు బీటలు వారినట్లు- అధికారులు గుర్తించారు. భవనం కూలిపోయే అవకాశం ఉన్నట్లు- అనుమానం వ్యక్తం చేస్తున్నారు. భవనంలో 14 ఏసీలు ఉన్నట్లు- అధికారుల విచారణలో వెల్లడైంది. ఆదివారం జరిగిన ఈ ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు- రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మరోవైపు ఈ ఘటనపై రాష్ట్ర మానవ హక్కుల సంఘం స్పందించింది. 17 మంది మృతిపై జూన్ 30లోగా నివేదిక సమర్పించాలని సీఎస్‌తోపాటు- హైదరాబాద్ సీపీ, అగ్నిమాపక డీజీ, టీ-ఎస్ఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజినీర్లకు ఆదేశాలు జారీ చేసింది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA






# సాయి ధన్సికతో పెళ్లికి ముహూర్తం ఫిక్స్..

తమిళ నటుడు విశాల్ ఎట్టకేలకు ఓ ఇంటివాడు కాబోతున్నాడు. త్వరలోనే హీరోయిన్ సాయి ధన్సికను పెళ్లాడనున్నాడు. సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో వారిద్దరూ పెళ్లి తేదీని ప్రకటించినట్లు సమాచారం. విశాల్, ధన్సిక ఇద్దరు 15 సంవత్సరాలుగా స్నేహితులుగా కాగా.. ఈ ఏడాదిలోనే ఏడడుగుల బంధంతో ఒకటి కాబోతున్నారు. గత కొద్దిరోజులుగా విశాల్ పెళ్లి వార్తలు వైరల్‌గా మారాయి. గతంలో పలువురు హీరోయిన్లతో పెళ్లి జరుగనున్నట్లు వార్తలు వచ్చినా అందులో ఏమాత్రం నిజం లేదని తేలింది. తాజాగా ధన్సికను విశాల్ పెళ్లి చేసుకోనున్నట్లుగా ప్రచారం జరుగుతున్నది. సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఇద్దరు పెళ్లి వార్తలను ధ్రువీకరించినట్లు సమాచారం. ఆగస్టు 29న ఇద్దరు పెళ్లి చేసుకోనున్నట్లు ప్రకటించినట్లు తెలుస్తుంది. విశాల్ బర్త్‌డే కూడా అదే రోజుకావడం విశేషం. విశాల్–ధన్సిక పెళ్లి వార్తలు వచ్చినప్పటి నుంచి ఇద్దరి మధ్య భారీగా వయసు తేడా ఉంది. విశాల్ వయసు ప్రస్తుతం 47 సంవత్సరాలు. ఆగస్టు నాటికి 48 సంవత్సరాలు. ధన్సిక నవంబర్ 20, 1989న జన్మించింది. ప్రస్తుతం ఆమెకు 35 సంవత్సరాలు. ఇద్దరి మధ్య దాదాపు 12 సంవత్సరాల వయసు తేడా ఉంది. సాయి ధన్సిక దక్షిణాదిలో పలు సినిమాలు చేస్తున్నది. తమిళం, కన్నడ, తెలుగుతో పాటు మలయాళ చిత్రాల్లోనూ నటించింది. రజనీకాంత్ నటించిన 'కబాలి' (2016) చిత్రంలో తన నటనతో అందరి ప్రశంసలు అందుకుంది. రజనీకాంత్ కుమార్ పాత్రలో నటించింది. ఇదిలా ఉండగా.. విశాల్, ధన్సిక గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్నారని.. ఆగస్టులోనే ఏడడుగులు వేయబోతున్నారు.

# ఆ ఘడియ కోసం ఎదురుచూస్తున్నా ..: తాప్సీ పన్ను

బాలీవుడ్‌లో లేడీ ఓరియెంటెడ్ సినిమాల ద్వారా ఎక్కువ గుర్తింపు తెచ్చుకున్నారు ఢిల్లీ భామ తాప్సీ పన్ను. ప్రస్తుతం వరుస సినిమాలతో తెగ బిజీగా ఉన్నది ఈ అందాలభామ. ఆమె నటిస్తున్న వో లడ్కీ హై కహా, గాంధారి సినిమాలు ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నాయి. రీసెంట్‌గా తాప్సీ డైరీలోకి మరో ఆసక్తికరమైన సినిమా వచ్చి చేరింది. ఆ వివరాల్లోకెళ్తే.. 2018లో ఆమె నటించిన సూపర్‌హిట్ కోర్ట్ డ్రామా 'ముల్క్'. ఆ సినిమా సీక్వెల్‌గా 'ముల్క్ 2' రానున్నట్టు తాప్సీ స్వయంగా తెలిపింది. ఈ విషయం గురించి ఆమె మాట్లాడుతూ 'నా మనసుకు దగ్గరైన పాత్ర 'ముల్క్'లో చేశాను. పాకిస్తాన్ ఉగ్రవాదం వల్ల ఓ భారతీయ ఇస్లాం కుటుంబం ఎదుర్కొన్న అవమానాల్నీ, బాధల్నీ కళ్లకు కట్టింది 'ముల్క్'. ఇప్పుడు ఫస్ట్‌పార్ట్‌ని మించేలా 'ముల్క్ 2' కథ రాసుకున్నారు డైరెక్టర్ అనుభవ్ సిన్హా. ఐడెండిటీ, విశ్వాసం, పౌరహక్కుల నేపథ్యంలో సాగే అద్భుతమైన కథగా ఈ సీక్వెల్ సాగుతుంది. సెట్స్‌కి ఎప్పుడెప్పుడు వెళ్తానా? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నా.' అని తెలిపారు తాప్సీ





# తమిళ అగ్రహీరో తెలుగు సినిమా షురూ.. వెంకీ అట్లూరి డైరెక్టర్

అటు స్టార్‌గా ఇటు నటుడిగా రెండు విధాలుగా గుర్తింపు తెచ్చుకున్న అతి కొద్ది మంది హీరోల్లో తమిళ అగ్రహీరో సూర్య ఒకరు. తెలుగునాట కూడా ఆయనకు అభిమానులు కోకొల్లలు. సూర్య నేరుగా తెలుగులో నటిస్తే చూడాలనే కోరికను కొన్నేళ్లుగా వివిధ సందర్భాల్లో అభిమనులు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. సూర్య కూడా తెలుగు సినిమా చేసేందుకు అనువైన సందర్భం కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. ఎట్టకేలకు ఆ సందర్భం రానేవచ్చింది. ఆయన డైరెక్ట్‌గా తెలుగులో చేస్తున్న సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు సోమవారం హైదరాబాద్‌లో జరిగాయి. టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకుడు. ప్రతిష్టాత్మక టాలీవుడ్ నిర్మాణ సంస్థ సితార ఎంటైర్టైన్మెంట్స్ ఈ సినిమాను నిర్మిస్తుంది. హీరో హీరోయిన్లు సూర్య, మమితా బైజులపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి అగ్ర దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ క్లాప్ కొట్టగా, నిర్మాత ఎస్.రాధాకృష్ణ బౌండ్ స్క్రిప్ట్‌ని దర్శకుడు వెంకీ అట్లూరికి అందించారు. సార్, లక్కీభాస్కర్ చిత్రాల తర్వాత వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి జి.వి.ప్రకాశ్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. రవీనా టాండన్, రాధిక శరత్‌కుమార్ కీలక భూమికలు పోషిస్తున్నారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తామని, వచ్చే ఏడాది సమ్మర్‌లో విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. తెలుగుతోపాటు తమిళంలో కూడా ఏకకాలంలో ద్విభాషా చిత్రంగా సినిమా తెరకెక్కనుంది. ఈ చిత్రానికి కెమెరా: నిమిష్ రవి, నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య, సమర్పణ: శ్రీకర స్టూడియోస్.

# డిఫరెంట్ యాక్షన్ డ్రామా కరాలి

నవీన్‌చంద్ర, రాశీ సింగ్, కాజల్ చౌదరి హీరోహీరోయిన్లుగా, రాకేష్ పొట్టా దర్శకత్వంలో, మందలపు శివకృష్ణ నిర్మిస్తున్న 'కరాలి' చిత్రం ప్రారంభోత్సవం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి సాహు గారపాటి కెమెరా క్లాప్ కొట్టగా, వ్యాపారవేత్తలు గోరంట్ల రవికుమార్, తుమాటి నరసింహారెడ్డి కెమెరా స్విచాన్ చేశారు. ఈ సదర్భంగా అతిథులంతా చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు. 'కరాలి' అనే పేరు ఎంత డిఫరెంట్‌గా ఉందో, సినిమా కూడా అంతే కొత్తగా ఉంటుందని, ఇంతవరకూ చేయని ఓ విభిన్నమైన పాత్రను ఇందులో చేస్తున్నానని, ఇదో డిఫరెంట్ యాక్షన్ డ్రామా అని హీరో నవీన్‌చంద్ర చెప్పారు. కథను నమ్మి చేస్తున్న సినిమా ఇదని నిర్మాత తెలిపారు. అవకాశం ఇచ్చిన నిర్మాతకు, హీరోకు దర్శకుడు రాకేష్ పొట్టా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగం అవుతున్నందుకు కథానాయిక కాజల్ చౌదరి ఆనందం వెలిబుచ్చారు. గరుడ రాముడు, రాజారవీంద్ర, వెంకటేశ్ ముమ్మిడి తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: అపూర్వ అనిల్ శాలిగ్రామ్, సంగీతం: వికాస్ బడిసా, సమర్పణ: మందలపు ప్రవల్లిక, నిర్మాణం: విక్రాంత్ ఫిల్మ్ క్రియేషన్స్

# తెలంగాణ నేపథ్యంలో..

రఘుబాబు, నాగదుర్గ, సమ్మెట గాంధీ, విజయలక్ష్మీ, బిత్తిరి సత్తి, బలగం సత్యనారాయణ, మహేంద్రనాథ్, శ్రీచరణ్, అశోక్ ప్రధాన పాత్రలు పోషించిన తెలంగాణ రూరల్ నేపథ్య చిత్రం 'కలివి వనం'. రాజ్ నరేంద్ర దర్శకుడు. మల్లికార్జున్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి నిర్మాతలు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా కొండగట్టు బృందావన్ రిసార్ట్‌లో ఈ సినిమా పోస్టర్‌ని మీడియావారి చేతుల మీదుగా విడుదల చేశారు. వన సంరక్షణ అనే కాన్సెప్ట్ చుట్టూ ఈ కథ తిరుగుతుందని, తెలంగాణ జగిత్యాల జిల్లాలోని గుట్రాజుపల్లి ప్రాంతంలో సారంగాపూర్ అడవుల్లో చిత్రీకరణ జరిపామని, తెలంగాణ నేపథ్యంలో వచ్చిన 'బలగం' మాదిరిగా ఈ సినిమా కూడా అఖండ విజయాన్ని అందుకుంటుందనే నమ్మకంతో ఉన్నామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: మదీన్ ఎస్కే.



# భారీ వర్షాలతో అధికారుల అప్రమత్తం

## కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా ఏర్పాట్లు: కలెక్టర్

**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్న వాతావరణ శాఖ, ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, మునిసిపల్, వ్యవసాయ తదితర శాఖల అధికారులను అప్రమత్తం చేసినట్లు– జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా 9154 970 454 నంబరుతో కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేశామని.. ప్రజలు తమకు ఎలాంటి ఇబ్బంది కలిగినా ఈ నంబరులో సంప్రదించి, సమాచారమివ్వాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా, సరఫరాలో ఆటంకం లేకుండా పంచాయతీరాజ్, మునిసిపల్ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటు–లో ఉండి, నిరంతరం పరిస్థితిని సమీక్షించాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా.. రోడ్లపై నిలిచిన నీటిని ఎప్పటికప్పుడు బయటకు పంపేందుకు అవసరమైన సిబ్బంది, ఇంజిన్లను సిద్ధం చేసినట్లు– తెలిపారు. ఒకవేళ ఎక్కడైనా చెట్లు– కూలితే వెంటనే తొలగించేలా ఆదేశాలిచ్చామన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని.. చెట్ల కింద నిలుచోవడం వంటివి చేయొద్దని, వాహనాలను భద్రమైన ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకోవాలని, వర్షాలు పడే సమయంలో అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సహాయక చర్యలు అవసరమైనా చేపట్టేందుకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉన్నట్లు– వివరించారు. వ్యవసాయ, అనుబంధ రంగాల జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పంటల రక్షణకు సంబంధించి తగు సూచనలు చేయాలన్నారు. ఒకవేళ విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే వెంటనే పునరుద్ధరించి, సరఫరాకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

# ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల చర్చలు

## ఉద్యమ కార్యాచరన వాయిదా

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

ఉపాధ్యాయ సంఘాలతో ఏపీ ప్రభుత్వ చర్చలు ఫలించాయి. దీంతో ఉద్యమ కార్యాచరణను ఉద్యోగ సంఘాలు తాత్కాలికంగా వాయిదా వేసుకున్నాయి. సమాంతర మాద్యమం విషయంలో మాత్రం మంత్రి నారా లోకేష్‌తో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకోనున్నారు. మంగళవారం ఉపాధ్యాయ సంఘాలతో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ సచివాలయంలో చర్చించారు. ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక తరఫున చర్చలు ఫలించినట్లు వారు ప్రకటించారు. ఎస్‌జీటీలకు మాన్యువల్ పద్దతిలో బదిలీలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఒప్పుకుందని చెప్పారు. ఉన్నత పాఠశాలల్లో 49 దాటిన తరువాత 2వసెక్షన్ ఏర్పాటు చేసేందుకు సర్కార్ అంగీకరించింది. ఫౌండేషన్ పాఠశాలల్లో 20 రోల్ దాటిన తరువాత 2వ పోస్టు ఇస్తామని.. ఉన్నత పాఠశాలల్లో నిర్వహించే ప్రాథమిక పాఠశాలలు విడిగా నిర్వహిస్తామని కూడా ప్రభుత్వం అంగీకారం తెలిపింది. అలాగే వర్క్ లోడ్ ఎక్కువయ్యే సందర్భంలో వర్క్ లోడ్ ఉన్న సబ్జెక్టులకు అవసరం మేరకు అకడమిక్ ఇన్ స్ట్రక్టర్, సర్‌ప్లస్ ఉపాధ్యాయులను సర్దుబాటు–చేయడానికి కూడా ప్రభుత్వం అంగీకరించింది.

# వక్ఫ్ చట్టంపై మరోమారు సుప్రీం విచారణ

**ప్రతిపాదిత మూడు అంశాలపైనే విచారణ**

**సుప్రీంను కోరిన కేంద్ర ప్రభుత్వం**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఏదైనా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తే.. దాన్ని మూడు అంశాలకే పరిమితం చేయాలని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. వక్ఫ్ చట్టంపై దాఖలైన పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్రం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరఫున వాదనలు వినిపిస్తూ.. గత బెంచ్ లాగానే విచారణను పరిమితం చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్ ధర్మాసనానికి తెలిపారు. కోర్టు మూడు అంశాలను గుర్తించిందని తుషార్ మెహతా తెలిపారు. ఆ మూడు అంశాలపై సమాధానం ఇచ్చామని.. తాజాగా పిటిషనర్లు లిఖితపూర్వక సమర్పణల్లో అనేక ఇతర అంశాలను లేవనెత్తుతున్నారన్నారు. తాము మూడు అంశాలపై అఫిడవిట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలనేది కేంద్రం తరఫున విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ వాదనను పిటిషనర్లు వ్యతిరేకించారు. పిటిషనర్ల తరఫున హాజరైన న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వి సొలిసిటర్ జనరల్ వాదనను వ్యతిరేకించారు. ఇంతకు ముందు ఏప్రిల్ 17న జరిగిన విచారణలో వక్ఫ్ బై–యూజర్‌తో సహా ఏ వక్ఫ్ ఆస్తిని డీ–నోటిఫై చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. అలాగే, వక్ఫ్ బోర్డులలో కొత్త నియామకాలు చేపట్టబోమని సుప్రీంకోర్టుకు తెలిపింది. ఇదిలా ఉండగా.. మూడు అంశాల విషయానికి వస్తే.. వక్ఫ్ బై యూజర్ లేదంటే.. వక్ఫ్ బై డీడ్ కింద వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను తొలగించే అధికారం కాగా.. రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ ముస్లిమేతరులను నియమించడాన్ని ముస్లింలు వ్యతిరేకించడం రెండో అంశం కాగా.. మూడో అంశం నిబంధనకు సంబంధించింది. సర్వే బాధ్యత సర్వే కమిషనర్ నుంచి కలెక్టర్ అధికారం ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం మంగళవారంనాడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు ఆమోదించిన చట్టం రాజ్యాంగబద్ధమేననే భావన ఉందని, స్పష్టమైన సందర్భం వెల్లడి కానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోకూడదని అన్నారు. మరీ ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కోర్టులు జోక్యం చేసుకోరాదన్నారు. అంతకన్నా తాము చెప్పవలసిన అవసరం లేదని చెప్పారు. వక్ఫ్‌ను స్వాధీనం చేసుకోవడం ఈ చట్టం ఉద్దేశమని పిటిషనర్ల తరఫు లాయర్ కపిల్ సిబాల్ అన్నప్పుడు సీజేఐ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ చట్టంపై గత విచారణ సందర్భంగా, మూడు అంశాలపై మధ్యంతర ఆదేశాలు జారీ చేయడానికి వాదనలు వింటామని ధర్మాసనం పేర్కొంది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించమని, ఈ మూడు అంశాలపై వెంటనే ఎలాంటి చర్యలు తీసుకోమని సుప్రీంకోర్టుకు గత విచారణలో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాగా, మంగళవారంనాడు విచార సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, వక్ఫ్ చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి విచారణను మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. కోర్టు గుర్తించిన మూడు అంశాలకు తాము సమాధాం దాఖలు చేశామన్నారు. అయితే ఇప్పుడు పిటిషనర్ల లిఖిత పూర్వక సమాధానాలు ఇతర అంశాలను ప్రస్తావించాయని, విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. ఈ కేసును విచారించి, మధ్యంతర ఉపశమనం ఎక్కడ ఇవ్వచ్చో పరిశీలిస్తామని గత సీజేఐ సంజీవ్ ఖాన్నా చెప్పారని, అందువల్ల కేవలం మూడు అంశాలకే తాము పరిమితమవుతామని చెప్పలేమని అన్నారు.

# కాళేశ్వరంలో అవినీతి వెలికి తీసే పనిలో కమిషన్

## కమిషన్ విచారణకు కెసిఆర్ హాజరుకావాలి ఈటెల బిజెపిలో బిఆర్ఎస్ కోవర్ట్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఘాటు వ్యాఖ్యలు




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాజకీయ కక్షతో కాదు, కేవలం అవినీతి చెందిన బాధ్యులను వెలికితీసే ఉద్దేశంతోనే కాళేశ్వరంపై విచారణ జరుగుతోందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేసే పార్టీ కాంగ్రెస్‌లో వివక్షకు అవకాశం లేదు. వివేక్, వంశీలపై ఎలాంటి వివక్ష లేదని పేర్కొన్నారు. తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జరుగుతున్న వివాదాల నేపథ్యంలో తాజాగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరంలో తప్పులు జరిగాయనే కారణంతోనే కమిషన్ కొంత సమయం తీసుకుని నివేదిక రూపొందించిందని ఆయన అన్నారు. కాళేశ్వరం విచారణలో కేసీఆర్, ఈటెల, హరీష్ రావులపై ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడం ముఖ్యమైన పరిణామంగా అభివర్ణించారు. వారు తప్పు చేయలేదంటే వివరణ ఇవ్వాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరంలో తప్పు జరిగిన విషయాన్ని కమిషన్ తేల్చిందని తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. విచారణ కమిషన్ శీలాన్ని శంకించాల్సిన అవసరం లేదు.. సాంకేతిక సమాచారం కోసం ఆలస్యం జరిగిందని అన్నారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సరే, శిక్ష తప్పదని.. కేసీఆర్ అమెరికా పారిపోవాలని చూస్తున్నట్టున్నారని వ్యాఖ్యానించారు. అలాంటి పని చేయొద్దని, ప్రభాకర్ రావు వెళ్లినట్టు– మీరు పోకండని హెచ్చరించారు. అలాగే కాళేశ్వరం నీటిని లిఫ్ట్ చేయడానికి కాదు, క్యాష్ లిఫ్టింగ్ చేయడానికే వాడుకున్నారు. తెలంగాణను దొంగల దొడ్డిగా మార్చారు అంటూ మండిపడ్డారు. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో ఒక్క పిల్లర్ అయినా కూలిందా? కానీ కన్నెపల్లె పంపు హౌస్ ఎందుకు మునిగిందని నిలదీశారు. మరోవైపు ఈటెలపై కూడా సంచలన వ్యాఖ్యలు చేస్తూ.. ఈటెలను బీజేపీలోకి కావాలనే పంపించారా కేసీఆర్? బీఆర్ఎస్ లో అక్రమాలు చేసిన తర్వాతే ఆయన పార్టీ మారారన్న అనుమానాలు ఉన్నాయి. ఇప్పుడు సీల్డ్ కవర్ కోసం వెయిటింగ్‌లో ఉన్నారని వ్యాఖ్యానించారు. అలాగే కిషన్ రెడ్డి లాంటి బానిసలతోనే దేశానికి నష్టం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసారు. దేశానికి ద్రోహం చేస్తున్న వాళ్ల పట్ల బీజేపీకి విధానం లేదని, రాహుల్ గాంధీ మీద మాట్లాడే అర్హత బీజేపీ నేతలకు లేదని ఆయన అన్నారు. బీజేపీ నేతలు ఎవరైనా దేశ స్వాతంత్రంలో పాల్గొన్నారా..? అంటూ ప్రశ్నించారు. పాకిస్తాన్ కు సమాచారం ఇచ్చిన కేంద్ర మంత్రి దేశ ద్రోహి కాదా.. కిషన్ రెడ్డి నల్లి కుట్ల లెక్క ఉంటాడని ఘాటు వ్యాఖ్యలు చేసారు. బీజేపీ కాదు.. బూతు జనతా పార్టీ, నీఛాతి నీచమైన బాషా.. సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని. బిజెపి పార్టీపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర విమర్శలు చేశారు. బిజెపి అంటే. భారతీయ జనతా పార్టీ కాదని.. అది బూతు జనతా పార్టీ అని మండిపడ్డారు. బిజెపి సోషల్ మీడియా వాళ్లకు సిగ్గు, లజ్జ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గాంధీ భవన్ లో అద్దంకి మీడియాతో మాట్లాడుతూ.. 'బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నల్లికుట్లోడి లాగ కనిపిస్తాడు.. కానీ ఇంత నీచపు సోషల్ మీడియా నడిపిస్తున్నాడు.

# జూన్ 1నుంచి రేషన్ షాపుల్లోనే బియ్యం పంపిణీ

## డోర్ డెలివరీకి గుడ్‌బై చెప్పిన ప్రభుత్వం వృద్దులకు ఇంటి వద్దకే బియ్యం చేరవేత కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన నాదెండ్ల




**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

జూన్ ఒకటో తేదీ నుంచి చౌకధర దకాణాల ద్వారానే రేషన్ సరఫరా చేస్తామని, 66 ఏళ్లు పైబడిన వృద్ధులకు డోర్ డెలివరీ చేస్తాని ఏపీ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంత్రివర్గ సమావేశం అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారధితో కలిసి నాదెండ్ల మనోహర్ మీడియాకు వెల్లడించారు. 29 వేల చౌక దుకాణాల ద్వారా గతంలో బియ్యం సహా ఇతర సరకుల సరఫరా జరిగేది. గత వైకాపా ప్రభుత్వం ఎండీయూల పేరిట ఈ వ్యవస్థను నాశనం చేసింది. 9,260 మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్‌ల కోసం రూ.1860 కోట్లు వృథా చేశారు. లబ్ధిదారులు తమ ఇబ్బందులను ఎవరికీ చెప్పుకోలేక పోయారు. 30శాతం మందికి రేషన్ అందడం లేదని ఐవీఆర్ఎస్ సర్వేలో తేలింది. రేషన్ సరఫరాకు వాహనాలు వచ్చాక జవాబుదారీ తనం లేదు, సరకులు ఎటు వెళ్తున్నాయో తెలియదు. వందల సంఖ్యలో క్రిమినల్ కేసులు ఈ వాహనాల ఆపరేటర్‌లపై నమోదయ్యాయి. బియ్యం అక్రమ రవాణా కోసం ఓ గ్రీన్ ఛానెల్ ఏర్పాటు– చేసుకున్నారు. 29వేల దుకాణాలకు 9వేల వాహనాలు సరిపోతాయా? దొంగలెక్కలు చూపి బియ్యం దారి మళ్లించారు. ఒక్కో వాహనానికి నెలకు రూ.27వేలు చొప్పున పౌరసరఫరాలశాఖ చెల్లిస్తోంది. చాలా అంశాలు పరిశీలించి వీటిని రద్దు చేయాలని నిర్ణయించాం. చౌక దుకాణాలు ప్రతినెలా 1 నుంచి 15వ తేదీ వరకు అందుబాటు–లో ఉంటాయి. జూన్ 1 నుంచి చౌక దుకాణాల ద్వారా మాత్రమే రేషన్ సరఫరా అవుతుంది. 9,260 వాహనాలు ఉచితంగా ఆయా లబ్దిదారులకు బదలాయించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని నాదెండ్ల మనోహర్ వివరించారు.




Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

జర్నలిస్టుల జాతరను జయప్రదం చేద్దాం




వార్త 8లో

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

బుధవారం, 21 మే 2025
పేజీలు : 8

# సౌర శక్తితో విద్యుత్ ఉత్పత్తి





వార్త 2లో



## బిఎస్పీ శేరిలింగంపల్లి ఇంచార్జిగా శంకరోళ్ల సురేష్ ముదిరాజ్ నియామకం

వార్త 8లో



## ఆకునూరులో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

వార్త 8లో

## ఐఎఫ్ఎస్‌లో నిఖిల్ రెడ్డి 11వ ర్యాంకు





వార్త 8లో

## ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి



వార్త 2లో



## హిందూ ధర్మ పరిరక్షణకు పాటు పడదాం...!

వార్త 8లో

# సౌర శక్తితో విద్యుత్ ఉత్పత్తి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

సౌర శక్తి వినియోగంతో విద్యుత్ ఉత్పత్తి చేసి ఆదాయంసంపాదించుకునేందుకు దేశంలోనే మొట్ట మొదటిసారిగా నల్గొండ జిల్లా, కట్టంగూరు మండలం, ఐటిపాములలో మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యులతో సోలార్ బ్యాటరీ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, కట్టంగూరు మండలం, ఐటిపాములలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో స్వబాగ్స్ ల్యాబ్స్ ద్వారా ఏర్పాటుచేసిన "స్వచ్ఛ శక్తి ఆఫ్ గ్రిడ్ కో ఆపరేటివ్ సోలార్ బ్యాటరీ యూనిట్ల" ను ప్రారంభించడమే కాకుండా, స్వచ్ఛ శక్తి కేంద్రం, మహిళా సంఘాల మధ్య కుదిరిన ఒప్పంద పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మహిళను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలనుకుంటే సాధించలేనిది ఇది లేదని, మహిళలు వంటింటికే పరిమితం కాదని అన్నారు. అభివృద్ధి చెందిన అమెరికా, జపాన్ లాంటి దేశాలు న్యూక్లియర్ ,థర్మల్ విద్యుత్తును పక్కన పెట్టి సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తికి వెళు తున్నారని, దాన్ని దృష్టిలో ఉంచుకొని మహిళలు ఇంటి వద్దనుండే ఆదాయం పొందేందుకు సోలార్ విద్యుత్తు యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హయాంలో మహిళలను లక్షాధికారులుగా చేయాలనే తలంపుతో ఆర్థిక సాయం అందించడం జరిగిందని, అదే సమయంలో తాను శాసనసభ్యుడిగా మహిళా స్వయం సహాయక సంఘాలకు 350 కోట్ల రూపాయల బ్యాంకు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని, స్వశక్తితో మహిళలు పైకి రావాలనే ఉద్దేశంతో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 50 మంది స్వయం సహాయక మహిళలకు 50 లక్షల రూపాయలనుఇచ్చి యూనిట్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు .అలాగే త్వరలోనే ఈ 50 మంది మహిళలకు బ్యాంకుల ద్వారా మూడు లక్షల రూపాయల చొప్పున బ్యాంకు రుణాలను ఇవ్వనున్నట్లు తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద నిరుద్యోగ యువతకు ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయలు చొప్పున జూన్ 2 న స్వయం ఉపాధికై ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. రానున్న రెండు నెలల్లో ఐటిపాముల మాదిరిగానే నల్గొండ మండలం, చర్లపల్లి గ్రామంలో సోలార్ విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేసి గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ రెండు గ్రామాలను తెలంగాణలోని ఇతర ప్రాంతాల వారు వచ్చి చూసే విధంగా తీర్చిదిద్దనున్నామని చెప్పారు. అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడమే కాకుండా, మహిళలు, అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. ఒక్కొక్కటి ఐదు లక్షల రూపాయలతో నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్ల లో భాగంగా ఐటిపాములకు 100 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మంత్రి మహిళలకు 10 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. అంతేకాక స్వచ్ఛ శక్తి కేంద్రం ,మహిళా సంఘాల మధ్య కుదిరిన ఒప్పంద పాత్రాలను అందజేశారునకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ మహిళలు ఇంట్లో కూర్చుని సోలార్ విద్యుత్ యూనిట్ల ద్వారా నెలకి కనీసం 2000 రూపాయల ఆదాయం సంపాదించవచ్చన్నారు. ఐటిపాములలో ప్రభుత్వం ద్వారా కోటి రూపాయలపైనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అంతేకాక అడిగిన వెంటనే రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 100 కోట్ల రూపాయల ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ను మంజూరు




చేయించారని, పైపులైన్ పనులు వేగంగా జరుగుతున్నట్లు ఆయన వెల్లడించారు.70 కోట్ల రూపాయలతో మూసి వరకు కెనాల్ లైనింగ్ పనులు నడుస్తున్నాయని చెప్పారు. స్వచ్ఛ శక్తి కేంద్రం గ్రామంలో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్తు యూనిట్లకు కోతుల బెడద లేకుండా సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామంలోని 50 మంది మహిళలతో పాటు, ఇతరులను సోలార్ విద్యుత్ యూనిట్ల ఏర్పాటుపై ప్రోత్సహించాలన్నారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మహిళలు కాలు బయట పెట్టకుండా ఇంటి నుండే ఆదాయాన్ని సంపాదించేలా సోలార్ విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఐఓటి ద్వారా ఈ బ్యాటరీ చార్జింగ్ విషయాలను తెలుసుకోవచ్చని చెప్పారు. ఈ సోలార్ విద్యుత్తు బ్యాటరీ జీవితకాలం సుమారు 10 సంవత్సరాలు ఉంటుందని, 3000 సైకిల్స్ ఈ బ్యాటరీ పని చేస్తుందని దశాబ్ద కాలం వరకు బ్యాటరీ మార్చాల్సిన అవసరం లేదని అన్నారు. సోలార్ విద్యుత్ బ్యాటరీ యూనిట్లను జాగ్రత్తగా భద్రపరచుకునే బాధ్యత మహిళలపై ఆధారపడి ఉందని, ముఖ్యంగా ప్రతికూల వాతావరణంలో జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. ఐటిపాములలో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ బ్యాటరీలను ఇన్స్టిట్యూషనలైజేషన్ చేసేందుకు ముందుకు తీసుకెళ్తామన్నారు. 100, 200 మీటర్ల పరిధిలో ఉన్న ఇంటి యజమానులను సైతం ఓకే గొడుగు కిందకు తీసుకొస్తామని, 50 మందితోపాటు గ్రామంలోని తక్కిన మహిళలను బ్యాటరీ ఏర్పాటులో భాగస్వాములను చేస్తామన్నారు. అలాగే జిల్లాలోని మరో గ్రామంలో సోలార్ విద్యుత్తు బ్యాటరీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మాజీ శాసనసభ్యులు నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ సౌర శక్తిని విద్యుత్తులోకి మార్చడం ద్వారా ఆదాయం పొందవచ్చని, అలాంటి యూనిట్ ఐటిపాములకే పరిమితం కాకుండా జాతీయ రహదారిపై ఇతర గ్రామాలలో ఏర్పాటు చేసి అందరికీ ఉపయోగపడేలా చేయాలని, తద్వారా రాష్ట్రవ్యాప్తంగా దీన్ని విస్తరించాలని కోరారు.స్వచ్ఛ శక్తి కేంద్రం సీఈఓ సుధాకర్ మాట్లాడుతూ ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 50 మంది మహిళలకు 50 లక్షల రూపాయలు అందించి ఏర్పాటుచేసిన సోలార్ విద్యుత్ బ్యాటరీ దేశంలోనే మొదటిదని, సూర్యశక్తిని వినియోగించుకుని ఆదాయం సంపాదించుకునేందుకు ఇది మంచి అవకాశం అని అన్నారు .ఈ బ్యాటరీ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలు, అలాగే విద్యుత్ కు బదులుగా బ్యాటరీల వినియోగించుకోవచ్చు అన్నారు. దీంతోపాటు పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ కాలుష్యం నివారించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు.మహిళలు సైదమ్మ, ఎల్లమ్మ, తదితరులు మాట్లాడారు.డి సి ఎం ఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, ఇంచార్జ్ రెవిన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,మండల ప్రత్యేక అధికారి,జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



## విద్యుత్ ప్రమాదంలో కాళ్ళు కోల్పోయిన బాధితుడికి ఆర్థిక సహాయం

### -మానవత్వం చాటుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామానికి చెందిన కూరపాటి వెంకటరత్నం మిషన్ భగీరథ సంస్థలో కూలీ పనులకు వెళ్లి విద్యుత్ షాక్ ప్రమాదానికి గురయ్యారు.ఈ ప్రమాదంలో తన రెండు కాళ్ళు పూర్తిగా కోల్పోయారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న వెంకటరత్నం ఇంటికి వెళ్ళి తన దీన పరిస్థితి గురించి తెలుసుకొని 25 కేజీల బియ్యం రెండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పరీక్ష ఫీజు కట్టడానికి డబ్బులు లేకా డిగ్రీ చదువుతున్న వెంకటరత్నం కుమారుడి చదువు ఆగిపోయిందని తెలియజెయ్యడంతో వారి కుమారుడు చదువుకోవడానికి చేయూత అందిస్తానని వారికి భరోసా ఇచ్చారు.అలాగే వారి కుటుంబానికి ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా వారితో పాటు సుబ్లేడు మాజీ సర్పంచ్ భూక్యా వీరన్న యలమంద గంధసిర నర్సయ్య నవీన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి

**మిర్యాలగూడ, మే 20 అక్షిత ప్రతినిధి :**



గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కేంద్రం పిలుపుమేరకు మంగళవారం మండలంలోని తుంగపాడు గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలతో సాధించుకున్న ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. అందులో భాగంగా బడ్జెట్లో ఈ పథకానికి నిధులు తగ్గిస్తూ వస్తుందని చెప్పారు. దాని ఫలితంగా వ్యవసాయ కార్మికులకు, కూలీలకు ఉపాధి తగ్గుతుందన్నారు. ఈ పథకం కాపాడుకోవడం వల్ల గ్రామీణ పేదలకు ఎంతో ఉపాధి దొరుకుతుందని దీనికోసం బలమైన పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద 365 రోజులు పని కల్పించాలని, రోజు కూలి కనీసం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో టెంట్, మంచినీరు, మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచాలన్నారు. కుటుంబంలో అందరికీ ఉపాధి పని కల్పించి ఆదుకోవాలన్నారు. పథకం నిర్వీర్యం కాకుండా బడ్జెట్లో నిధులు పెంచాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా పాల్గొన్నారు.

# జులై 9న జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## -ఆర్టీసీ నాయకులు హనుమంతరావు రోశయ్యల పిలుపు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జాతీయ కార్మిక సంఘాల కోఆర్డినేషన్ కమిటీ పిలుపుమేరకు జూలై 9 న జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆర్టీసీ నాయకులు బత్తినేని హనుమంతరావు గుగ్గిళ్ళ రోశయ్యలు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం ఖమ్మం డిపో వద్ద మొదటి షిఫ్ట్ నుండే ఉద్యోగులు డిమాండ్ బ్యాడ్జీలు ధరించి జులై 9 న సమ్మెను జయప్రద%శీ% చేద్దామంటూ విధులకు హాజరయ్యారు.స్టాప్ అండ్ వర్కర్స్ యూనియన్( ఐ ఎన్ టి యు సి అనుబంధం) రాష్ట్ర కార్యదర్శి బతినేని హనుమంతరావు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య ల ఆధ్వర్యంలో కార్మికులు నిరసన దినం పాటించారు. ఈ సందర్భంగా హనుమంతరావు రోశయ్యలు ప్రసంగిస్తూ జులై 9 వ తారీఖున జరుగునున్న దేశ వ్యాప్త సమ్మె భారత కార్మికవర్గ హక్కుల రక్షణ కోసం రాజ్యాంగ రక్షణ కోసం,8 గంటల పని విధానాన్ని కాపాడుకోవడం కోసం చట్టబద్ధంగా ఉన్న కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం కార్మికవర్గాన్ని కట్టు బానిసలుగా చేసి కార్మిక వర్గ శ్రమను యజమానులకు కారుచౌక గా దోచి పెట్టేందుకు చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా జరిగే సమ్మెను ఆర్టీసీ కార్మిక వర్గం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్పుచేస్తూ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే విధానాలను అవలంబిస్తుందని అందువలన కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్ లను రద్దు చేయాలంటూ జూలై తొమ్మిదో తారీఖున జరిగిన సార్వత్రిక జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గానికి నష్టదాయకమైన లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలని మోటార్ వెహికల్ యాక్ట్ 2019లో సవరణ చేయాలని ఆర్టీసీలే బస్సుల కొనుగోలు నిర్వహణ ఆపరేషన్ చేసేలా విద్యుత్ బస్సుల విధానం మార్చాలని విద్యుత్ బస్సుల సబ్సిడీలో వయబిలిటీ గ్యాప్ పండ్ ఆర్టీసీలకు ఇవ్వాలని మహాలక్ష్మి సర్వీస్ లో నగదు ఎక్కువ తేవాలనే వేధింపులు ఆపాలని కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండి పుల్లయ్య,గడ్డం వెంకటయ్య చెరుకూరి రామకృష్ణ గడ్డం అయోధ్య,మణి భాగ్యలక్ష్మి,శాంతకుమారి సురేష్ వెంకటేష్ బుగ్గవీటి లింగమూర్తి నరసింహాచారి ఆర్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేవీటి స్పోర్ట్స్ లో 36వ వార్షికోత్సవం



**భూదాన్ పోచంపల్లి, అక్షిత ప్రతినిధి:**

భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని కేవీటి కోవెలలో కె వి టి స్పోర్ట్స్ క్లబ్ 36వ వార్షికోత్సవ కర్నాటి వెంకటేష్ 58 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీటి స్పోర్ట్స్ ల అధ్యక్షుడు కర్నాటి వెంకట బాల సుబ్రహ్మణ్యం సంఘ భవనంలో కర్నాటి వెంకటేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కాలనీలోని పలువురు పేదలకు బియ్యాన్ని అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 36వ యారు సంవత్సరాలుగా కేవీటి స్పోర్ట్స్ క్లబ్ విద్య వైద్యం , తో పాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్రంలోనే ఉత్తమ యువజన యువజన సంఘంగా అవార్డు పొందిందని ఆయన తెలిపారు రానున్న రోజుల్లో పేద ప్రజల ఆరోగ్యం కోసం ముఖ్యంగా మహిళల వైద్య సేవలు అందించిన లక్ష్యంతో ప్రణాళిక సిద్ధం చేసిందని దీనికి అనుగుణంగా ప్రతి చేనేత కాలనీలో మహిళలందరికీ ఉచితంగా వైద్య సేవ అందించడానికి ఆయన అన్నారు రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శవంతం తీర్చిదిద్దడానికి తనవంతంగా ప్రయత్నం చేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో. ప్రధాన కార్యదర్శి ఏలే ఉమాశంకర్, సభ్యులు వాళ్ళందాస్ మహేష్, కొంక సతీష్, మహేశ్వరం వెంకటేష్, తడక విష్ణు, సీత శ్రీనివాస్, గడ్డం దేవిక నందన్, మంగళపల్లి రాజా రమేష్, తోపాటు పలువురు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు చేయండి

## మండల డిప్యూటీ తహసిల్దార్ కు మెమోరండం

## తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్

**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**

వరి కోతలు కోసి నెల రోజులవుతున్న వరి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు వరి ధాన్యం కల్లాల దగ్గర రోడ్ల పై పెట్టుకున్నారని వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ అన్నారు, కొడంగల్ లోని మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు చేయాలని మండల డిప్యూటీ తహసిల్దార్ బండారి శ్రీనివాస్ కు మెమోరండం అందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యాన్ని నెల రోజుల నుండి కల్లాలలో పెట్టుకుని నెల రోజులు అయితే పంటలు వేసే సమయం దగ్గర వస్తున్న పంట పొలాలు చదును చేయకుండా వరి ధాన్యం దగ్గరనే కాపల ఉండవలసి వస్తుందని అన్నారు, ట్రాక్టర్ ద్వారా తీసుకెళ్లిన ఖాళీ చేసేందుకు మూడు నాలుగు రోజుల సమయం పడుతుందని ట్రాక్టర్లకు కిరాయి చెల్లించాలంటే రైతులకు భారంగా మారుతుందన్నారు, అమాలీలకు ఒక బస్తాకు ఏడు రూపాయల చొప్పున అదనంగా డబ్బులు ఇస్తూ రైస్ మిల్ల ర్లు ఒక బస్తకు మూడు నుంచి ఐదు కిలోల వరి ధాన్యం తీస్తున్నారన్నారు, మిల్లర్లను మూడు నుంచి ఐదు కిలోలు ఎందుకు తీస్తున్నారని రైతులు అడిగితే వరి ధాన్యం కొనుగోలు చేయమని రైతులను భయపెడుతున్నారన్నారు, బయట దళారులకు అమ్మితే మిగిలేది ఏముండదని అమ్మిన తర్వాత డబ్బులు ఇవ్వకుండా మోసం చేసే పరిస్థితి ఉందన్నారు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో దాన్యం అమ్మితే బోనస్ వస్తుందని డబ్బులు వస్తాయి నమ్మకం ఉంటుందని రైతులు ఆశతో ఎదురు చూస్తుంటే కొనుగోలు కేంద్రాలలో మాత్రం కొనుగోలు చేయక లారీలు రాక రైతులు వరి ధాన్యం దగ్గర పడిగాపులు కావలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు, వరి పంట చేతికి వచ్చిన రోజు నుంచి ఇప్పటివరకు ప్రతిరోజు వర్షం పడుతున్న రైతులు వరి ధాన్యాన్ని కాపాడుకునేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘంగా డిమాండ్ చేస్తున్నామన్నారు, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మొగిలి అనంతయ్య, బాబ్య నాయక్, బి. ప్రవీణ్, నర్సింలు, రాజు నాయక్, పాండ్యా నాయక్ తదితారులు



# నూతన తాసిల్దారుగా పి శ్రీనివాస్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, అక్షిత ప్రతినిధి:**

భూదాన్ పోచంపల్లి మండల తాసిల్దార్ గా పి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు వలిగొండ నుండి బదిలీపై పోచంపల్లి తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు ఇప్పటివరకు ఇన్చార్జ్ తహసిల్దారుగా మండల డిప్యూటీ తహశీల్దార్ నాగేశ్వరావు విధులు నిర్వహించారు.



# నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-ప్రణాళికాబద్ధంగా విత్తనాల స్టాక్ అందుబాటులో పెట్టుకోవాలి

-రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు

-విత్తనాల విక్రయం, ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాలోని రైతులకు నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విత్తనాల విక్రయం ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లతో నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో విత్తనాల డీలర్లు నిబంధనలు పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్ముతున్నారని 99 శాతం వరకు ప్రక్రియ సజావుగా జరుగుతుందని ఒక్క శాతం కూడా పొరపాట్లు జరగకుండా రాబోయే సీజన్ లో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు.జిల్లాలో రాబోయే వానాకాలం సాగుకు అవసరం అయ్యే విత్తనాలు ఏ ప్రాంతంలో ఎంత డిమాండ్ ఉంటుందో అంచనా వేసి దానికి అనుగుణంగా అక్కడ ఆ విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.

జిల్లాలో రైతులంతా ఒకేసారి నాట్లు వేయకుండా ప్రణాళిక ప్రకారం నాట్లు జరిగేలా చూడాలని ప్రతి మండలం పరిధిలో ఎప్పుడు నాట్ల ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ తయారు చేసుకోవాలని వరియేతర పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.రైతులకు విత్తనాలు అమ్మే సమయంలో నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు.విత్తనాల బ్యాగ్ పై లేబుల్ నిల్వ చివరి గడుపు తేదీ మొదలగు వివరాలకు స్పష్టంగా తెలియజేసి అమ్మాలని అన్నారు.విత్తనాల అమ్మకం రికార్డ్ వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేసిన సమయంలో రికార్డులు అప్ డేట్ కాకపోతే చర్యలు తీసుకుంటామని అన్నారు. విత్తనాల అమ్మకం సమయంలో రైతులకు తప్పనిసరిగా తేది విత్తనం వివరాలతో సహా రశీదు అందించాలని కలెక్టర్ తెలిపారు.విత్తనాలను లైసెన్స్ ఉన్న డీలర్లు రిటైలర్లు మాత్రమే విక్రయించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలో ఎవరైనా అనధికారంగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. క్రాప్ బుకింగ్ సమయంలో ప్రతి రైతు దగ్గర విత్తనాలు ఎక్కడి నుంచి వచ్చాయో వివరాలు సేకరించాలని కలెక్టర్ ఏఈఓ లకు సూచించారు.జిల్లాలో విత్తనాల షాపుల తనిఖీ షెడ్యూల్ రూపొందించాలని ఒక చెక్ లిస్ట్ తయారు చేసుకుని ప్రతి షాపును పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని కలెక్టర్ తెలిపారు. గత సీజన్ లో జిల్లాలో పత్తి మిర్చి వంటి పంటలు 300 నుంచి 400 ఎకరాలలో దాదాపు 100 మంది రైతులు నకిలీ విత్తనాల బాధితులయ్యారని భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

రైతుల పక్షంగానే ప్రభుత్వం జిల్లా యంత్రాంగం పని చేస్తుందని రైతులకు నష్టం చేకూర్చాలని ఎవరైనా వ్యాపారి భావిస్తే వారి పట్ల జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్న వివిధ చట్టాలను వినియోగించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే సంబంధిత డీలర్ల నుంచి రైతులకు శాస్త్రీయంగా నష్టపరిహారం అంచనా వేసి చెల్లించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు డీలర్లకు తెలిస్తే వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటించే విత్తన డీలర్ల పట్ల అనవసరపు చర్యలు అధికారుల వైపు నుంచి కూడా ఉండవని అనవసరంగా ఇబ్బందులకు గురి చేసే ప్రక్రియ చేయవద్దని కలెక్టర్ తెలిపారు. మార్కెట్ లో డిమాండ్ లేని విత్తనాల రకాలు సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ విస్తరణ అధికారి మిర్చి వరి మక్క వివిధ రకాల పంటలలో ఉపయోగించకూడని విత్తనాల రకాలపై తన క్లస్టర్ పరిధిలో ప్రకటన జారీ చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి శ్రీనివాస రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య జిల్లా ఉద్యానవన అధికారి ఎంవి మధుసూదన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వాసవిరాణి వెంకటేశ్వరరావు విజయచంద్ర సరిత మండల వ్యవసాయ అధికారులు ఫర్టిలైజర్ రిటైలర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలి ఎమ్మెల్యే, ఎమ్మార్వో కు వినతి





**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధి 14 వ డివిజన్, వర్ధన్నపేట నియోజకవర్గం లోని ఎన్టీఆర్ నగర్ కాలనీవాసులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,వరంగల్ తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్ లను కలసి వినతి పత్రం అంద జేశారు. కాలనీలలో సీసీ రోడ్ల అభివృద్ధి, కమిటీ హాల్ నిర్మాణం చేయాలని, స్మశాన వాటిక ప్రారంభించాలని కోరారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 14 డివిజన్ అధ్యక్షులు సయ్యద్ ఇంతియాజ్, కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ నగర్ శాఖ అధ్యక్షులు ఈర్ల రాజేందర్ మాట్లాడుతూ సుమారుగా 25 ఏళ్ల నుండి ఇబ్బందుల్లో ఉన్నామని ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమార్, కస్తూరి భరత్, పిట్ట సుధీర్, షాజది, ఎలేంద్ర,ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులకు అందడం లేదు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

కాంగ్రెస్ నాయకుల ఒంటెద్దు పోకడలతో పార్టీ కోసం పని చేసిన వారిని పక్కన పెట్టి పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారికి పథకాలు అందజేస్తున్నారని పార్టీలో పని చేసిన వారిని గుర్తించి పథకాలు అందజేయాలని వినతిపత్రంలో మున్నూరు కాపు సంఘం నాయకులువిజ్ఞప్తి చేశారు.తల్లాడ మండల పరిధిలోని నారాయణపురం గ్రామస్తులు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు కాపా సుధాకర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ పార్టీలో ఎవరు పనిచేశారు.ఎవరు పార్టీకి ద్రోహం చేశారు. అనేది తనకు తెలుసునని పార్టీలో పని చేసిన వారికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు నాయిని నాగేశ్వరరావు బత్తిని కోటేశ్వరరావు దేవబత్తిని సీతారాములు పాశం వాసు ఎర్రబోలు రమేష్ పవన్ సతీష్ సత్యనారాయణ పాలగాని నాగేష్ తోట విష్ణు బత్తిని నరసింహారావు నాయిని కిరణ్ తదితరులు సంఘ నాయకులు పాల్గొన్నారు.



# బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**






బహుజన వామ పక్ష కార్మిక సంఘాల జే ఏ సీ ఆధ్వర్యంలో అంజయ్య భవన్ కార్మిక శాఖ రాష్ట్ర కార్యాలయం ముందు భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి, అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.తుడుం అనిల్ కుమార్ అధ్యక్షులు పేర్కొన్నారు. 20 మే2025 నాడు బహుజన ,వామ పక్ష కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో 4 లేబర్ కార్డులను రద్దు చేయాలి మరియు అసంఘటిత, సంఘటిత కార్మికులకు కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం మరియు అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లతో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి కమిషనర్ కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎ.ఐ.సి.టి.యు రాష్ట్ర అధ్యక్షులు తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతు భారత బహుజన కార్మిక వర్గానికి రాజ్యాంగం కల్పించిన 44 రక్షణ చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక యాజమాన్య అనుకూల నాలుగు కోడ్ ల ను తెచ్చిన బిజెపి కేంద్ర ప్రభుత్వం అంబానీ, ఆదాని లాంటి స్వదేశీ, విదేశీ కార్పోరేట్ కంపెనీలకు లాభాల కోసం తెచ్చిన కార్మిక వ్యతిరేక 4 కోడ్ లను రద్దు చేయాలని,పబ్లిక్ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, కనీస వేతనాలు మరియు ఉద్యోగ భద్రత, కనీస కార్మిక చట్టాలు అమలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లోని ఔట్ సోర్సింగ్,కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆలోపు సుప్రీంకోర్టు తీర్పుననుసరించి కనీస వేతనం రూ 26 అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర రక్షణ చట్టాలను చేయాలని డిమాండ్ చేయాలని,బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ,30,000,అమలు చేయాలని. ఇ,పి,ఎఫ్,పెన్షన్,15000/-ఇవ్వాలని, బీడీ పరిశ్రమ పై కేంద్ర ప్రభుత్వం విధించినా,ఆంక్షలు ,జి,యస్, టీ,కోప్టా చట్టం ను రద్దు చేయాలని, అన్ని రంగాలలో ని పరిశ్రమలలో, ప్రభుత్వ శాఖల్లో ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులను పరిమినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఏఐసిటియు రాష్ట్ర నాయకులు కర్ర దానయ్య ,జి.శివాని, ఎం రాజు, నరసింహ,యాదగిరి ,బి.ఎల్.టి.యురాష్ట్ర నాయకులు ,కె.హెచ్.పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కె.చంద్రశేఖర్,బిఎఫ్ టి యు నాయకులు ప్రసాద్,టియుసిఐ రాష్ట్రనాయకులు,ఎఐఎఫ్ టియు ,రాష్ట్ర,నాయకులు, మల్లేష్,రాష్ట్ర, నాయకులు,యకయ్య,టీ.ఎఫ్ .టీ.యూ,రాష్ట్రఉపాధ్యక్షులు పి.యాదగిరి, టీ,యస్,కే,పి,యస్, రాష్ట్ర అధ్యక్షులు, మైలరం ,జంగయ్య, రాష్ట్ర నాయకులు, గ్యార సాలయ్య,యస్, ప్రభాకర్,కే,హెచ్,పి,యస్,రాష్ట్ర,నాయకులు,యం,వెంకటయ్య,టీ.వి. వి.యు,తెలంగాణ వ్యవసాయ వృతి దారుల సంఘం,రాష్ట్ర అద్యక్షులు,డోలక్ యాదగిరి, పి.వి.కే.వి.రాష్ట్ర నాయకులు, శేక్ శావాలి, ఐ.ఎఫ్.టీ.యూ, జాతీయ నాయకులు, సునీత,ప్రగతీ శీల మహిళల సంఘం,రాష్ట్ర నాయకురాలు,మేకల రాజేందర్,గంగా శంకర్,బహుజన మున్సిపల్ యూనియన్, రాష్ట్ర నాయకులు, బి,జగదీష్, యస్, డి,సైయ్యద్,తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక రాష్ట్ర నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర రక్షణ చట్టాలను చేయాలని డిమాండ్ చేయాలని,బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ,30,000, అమలుచేయాలని.ఇ,పి,ఎఫ్,పెన్షన్,15000/-ఇవ్వాలని, బీడీ పరిశ్రమ పై కేంద్ర ప్రభుత్వం విధించినా,ఆంక్షలు ,జి,యస్, టీ,కోప్టా చట్టం ను రద్దు చేయాలని, అన్ని కాస్ట్ లీ , ప్రభుత్వ శాఖల్లో ఔట్ సోర్సింగ్ కార్మికులను పరిమినెంట్ చేయాలని కర్ర దానయ్య ఏఐసిటియు రాష్ట్ర కమిటీ కోశాధికారి డిమాండ్ చేసారు.

# ఘనంగా టి పి సి సి రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరై పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మందుల సామేలు



**అడ్డ గూడూరు, అక్షిత ప్రతినిధి-::**

టిపిసిసి రాష్ట్ర నాయకులు , మెర్సీ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ చైర్మన్ ఇటికాల చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో ఎమ్మార్ గార్డెన్లో జరిగిన పుట్టినరోజు వేడుకకు ముఖ్య అతిథిగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు హాజరై శాలువాతో సన్మానించి,కేక్ కట్ చేసి, చిరంజీవికి కేక్ తినిపించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తీసుకొచ్చిన కేకులను కట్ చేయించి ఆయనకు తినిపించారు. శాలువాలు కప్పి, బొకేలు, జ్ఞాపికలను అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మన గోటి జోజి, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, మోత్కూర్ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్ చిత్తలూరు సోమన్న, మందుల సోమన్న, కేసారపు శ్రీనివాస్ రెడ్డి,కోటపాక బాలరాజు, ఖమ్మంపాటి సోమన్న,బెల్లంకొండ యాదయ్య, వెంకన్న,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు బండి కుమార్ కు డాక్టరేట్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ బండి కుమార్ డాక్టరేట్ కు ఎంపికయ్యారు.తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఇంటర్నేషనల్ ఫీస్ యూనివర్సిటీ వారు ఈ అవార్డుకు ఎంపిక చేశారు. బండి కుమార్ గత 12 సంవత్సరాలుగా వివిధ ఛానెల్స్ పత్రికల్లో వివిధ హెరీదాల్లో జర్నలిస్ట్ గా పనిచేస్తున్నారు. అనేక అంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ అదేవిధంగా ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రభుత్వాల ద్వారా వాటిని పరిష్కరించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. ఈవిధంగా సమాజానికి సేవచేస్తూ సీనియర్ జర్నలిస్ట్ గా పనిచేస్తున్నందుకు అతని సేవలను గుర్తించి దక్షిణ భారతదేశం తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ ఊటీలో ఈ నెల 31 న ఆయనకు డాక్టరేట్ ప్రధానం చేస్తున్నారు.



# బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎం.రవి యాదవ్.

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి :**

- తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ని సోమ వారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి కలవడం జరిగింది. కేటీఆర్ మాట్లాడుతూ 25వ వార్షికోత్సవం సందర్భంగా 25 కార్ల తో వినూత్న ర్యాలీ చేయడం చాలా బాగా అందరినీ ఆకట్టుకుందని అభినందనలు తెలిపారు. మీరు పార్టీ కోసం చేసిన సేవలు పార్టీ ఉన్నన్ని రోజులు మిమ్మల్ని మరవదు అని చెప్పుకొచ్చారు. శేరిలింగంపల్లి లో బీఆర్ఎస్ పార్టీ కి మళ్ళీ పూర్వ వైభవం తీసుకొచ్చారు ఇలానే పార్టీ ని ఇంకా ముందుకు తీసుకొని రావాలి. ప్రజలలో చైతన్యం బాగా తెస్తున్నారు యువత కూడా మీ వెంట నడుస్తుందని చెప్పుకొచ్చారు. శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ మాకు మీరే ఆదర్శం మీ వెంటే మీ బాటలో నడవడం నాకు చాలా సంతోషంగా ఉంది మా బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఉన్నంతవరకు మా శాయశక్తుల పార్టీ బలోపేతం కోసమే పని చేస్తామని కేటీఆర్ తో చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కే ఎన్. రాములు, ప్రభాకర్ గౌడ్, స్వామినాథ్, శ్రీకాంత్ యాదవ్, స్వామి ముదిరాజ్ , శంకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.





# వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలి.

## ప్రముఖ సీనియర్ న్యాయవాది మేకల వెంకట్రావు

**కోదాడ అక్షిత ప్రతినిధి**



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ప్రముఖ సీనియర్





న్యాయవాది మేకల వెంకటరావు కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో ఈనెల 3,4 తేదీలలో హైదరాబాదులో జరిగిన తెలంగాణ ఏక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందిన 12 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి అత్యుత్తమ ప్రతిభ కనబరచిన సందర్భంగా ఈరోజు సూర్యాపేట జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోచ్ పాలడుగు ఖ్యాతితో కలిసి క్రీడాకారు లను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఈ నెలలో బీహార్ రాష్ట్రం రాజ్ గిరిలో జరిగిన ఖేలో ఇండియా యూత్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుంచి టెక్నికల్ అఫీషియల్ గా ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ కోచ్ పాలడుగు ఖ్యాతిని ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అపాయింట్ చేసిన సందర్భంగా వారిని ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు ఎస్ ఆర్ కె మూర్తి, మల్లికార్జున్ రెడ్డి, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ ఓరుగంటి కిట్టు, కోచ్ లు పాలడుగు ఖ్యాతి, శివా పాల్గొన్నారు.

# పార్టీ ప్రోటోకాల్ తప్పితే ఎంతటి వారికైనా చర్యలు తప్పవు:

## కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

జనగామ నియోజకవర్గంలో కొందరు కావాలని ఎమ్మెల్యే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోసం పనిచేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీలో చేరి బిఆర్ఎస్ పార్టీకి తొత్తులుగా ఉంటూ జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారు అని అన్నారు.జనగామ నియోజకవర్గం చేర్యాల ప్రాంతానికి చెందిన నాగపురి కిరణ్ 2014 వరకు కాంగ్రెస్ పార్టీ లో ఉండి,2014 తరవాత టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే పార్టీ మరి ,గత ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో బిఆర్ఎస్ లో ఉండి కాంగ్రెస్ పార్టీ కి , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి నష్టం చేసిన వ్యక్తీ ,కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే మళ్ళీ కాంగ్రెస్ లో చేరి ఇప్పుడు కావాలని జనగామలో గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తూ, అనారోగ్యం తో ఉన్న వారి వద్దకు వెళ్ళి డబ్బులు కమిషన్ తీసుకొని ఏదో ఒక మంత్రితో పైరవీ చేసి సీఎంఆర్ఎఫ్ చెక్కులు బాధితులకు సమయానికి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ, తానే సొంతంగా చెక్కులు తెప్పించినట్టు వ్యవహరిస్తూ తనకు ఎలాంటి అధికారం లేకున్న జనగామలో ప్రోటోకాల్ కు విరుద్ధంగా నాయకులకు సమాచారం ఇవ్వకుండా ప్రోగ్రాంలు పెట్టి పంపిణీ చేస్తూ. కాంగ్రెస్ పార్టీ పరువు తీస్తున్నాడు అని



అన్నారు. అదేవిధంగా అతను గత ప్రభుత్వం లో కూడా సీఎంఆర్ ఎఫ్ చెక్కులు అమ్ముకొని ఇదే విధంగా గ్రూపు రాజకీయాలు చేసిన చరిత్ర అతనికే ఉంది అని అన్నారు. కావున నాయకులు జనగామ లో గ్రూప్ రాజకీయాలకు చెక్ పెట్టీ ,పార్టీ ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఏది ఏమయినా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డిసూచన మేరకు పార్టీ కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించి , ప్రభుత్వం కి, పార్టీ మంచి పేరు వచ్చే విధంగా ఉండాలనిఅన్నారు. ప్రతి ఒక కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరారు.నాగపురి కిరణ్ వ్యవహారం పై ఎం ఎల్ సి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు పిర్యాదు చేసి.నాగపురి కిరణ్ ని పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేసే వరకు ఊరుకోమని తెలిపారు. జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ లో గ్రూప్ రాజకీయాలకు తావు లేదు అని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అన్నారు .

# భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



మంగళవారం, జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని ఆర్డీఓ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ భూ భారతి - రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక ఉప కలెక్టర్లు, నియోజకవర్గ మండలాల తహసీల్దార్ లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రతి మాడ్యూల్ లో వచ్చిన వివిధ భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, మిస్సింగ్ నంబర్, భూ సేకరణ, కోర్టు కేసులు, డిజిటల్ సంతకం వంటి మాడ్యూల్ లలోని సమస్యల పరిష్కారం దిశగా క్షుణ్ణంగా చర్చించారు. అదే విధంగా ఈ భూ సమస్యల దరఖాస్తులన్నింటినీ క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి, ఆయా భూ సమస్యల పరిష్కారంలో వేగం పెంచి, త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో, అలాగే ప్రత్యేకంగా తహసీల్దార్ కార్యాలయానికి కలిపి ఇప్పటివరకు మొత్తం (1900) దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రత్యేక ఉప కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గ మండలాల తహసీల్దార్ లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# డిజిటల్ టెక్నాలజీ అనుసంధానంతో బోధన చేయాలి...

## విద్యాధికారి ఎండి సలీం షరీఫ్.

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణం పిఎంశ్రీ జడ్పీ బాయ్స్ హై స్కూల్ నందు కోదాడ మండలస్థాయి ఐదు రోజుల ఉపాధ్యాయుల వృత్యంతరశిక్షణాకార్యక్రమాన్ని కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ ప్రారంభించి మాట్లాడినారు. మే 20 నుండి 24 వరకు ఐదు రోజులు జరిగే శిక్షణా కార్యక్రమంలో సమయపాలన పాటించాలని, శిక్షణ అంశాలను అవగాహన చేసుకుని ఉపాధ్యాయులు పాఠశాలబోధనలో అమలు చేసి విద్యాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. 2025 - 26 విద్యా సంవత్సరంలో ప్రతి పాఠశాల యందు పిల్లల సంఖ్య పెంచదానికి ప్రతి ఉపాధ్యాయుడు బడిబాట కార్యక్రమం ద్వారా పాఠశాలలో ఉన్న ప్రత్యేకతలు వసతులను తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లి ఇంటింటికి తిరిగి పిల్లల నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. ఆధునిక టెక్నాలజీ కంప్యూటర్ పరికరాలను బోధనోపకరణాలుగా ఉపయోగించుకొని నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ప్రతి సబ్జెక్టు యందు చదవడం, రాయడం అర్థమెటిక్ చతుర్విధ ప్రక్రియలను సాధించడం, ప్రతి ఉపాధ్యాయుడు ప్రతిరోజు ఒక గంట ప్రత్యేక శ్రద్ధతో పాఠశాల ప్రారంభం నుండి 60 రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలన్నారు. విద్యార్థులు అభ్యసనా సామర్థ్యాలను సాధించడానికి సరైన వాతావరణాన్ని పాఠశాల తరగతి గదిలో కల్పించడంలో ఉపాధ్యాయుడు శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలు భోధనా నైపుణ్యాలతో పాఠ్యప్రణాళిక






తయారు చేయడం చేసుకోవాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల సామర్థ్యాల సాధనలో ప్రత్యేక దృష్టి పెట్టాలని, శిక్షణ ద్వారా అవగాహన చేసుకున్నా అంశాలను పాఠశాలలో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం మార్కండేయ, రిసోర్స్ పర్సన్ గా రవిచందర్, పద్మ, స్రవంతి, అంకులయ్య, రామా నాయక్, వేణుబాబు, సుమయ్య పర్వీన్, అజీముద్దీన్, శ్రీనివాస్, సీఆర్పీలు సుజాత, సురేష్, సీతారాం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# వీ హబ్ తో గీతం అవగాహనా ఒప్పందం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

తెలంగాణ ప్రభుత్వం మహిళా వ్యవస్థాపకుల కోసం నెలకొల్పిన వీ హబ్ తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాయం ఒక అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ర్యాంప్ (ర్యాంప్ - సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల పనితీరును పెంచి, వాటిని వేగవంతం చేయడం) చొరవను ఘనంగా ప్రారంభించిన సందర్భంగా ఈ అవగాహన కుదరడం విశేషం. ఈ సహకారం మహిళలు నడిపే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను (ఎంఎస్ఎంఈలు) ముందుకు తీసుకెళ్లడంలో, ఈ ప్రాంతం అంతటా వారి వృద్ధిని వేగవంతం చేయడంలో ఒక కీలకమైన ముందడుగును సూచిస్తోంది. మహిళా వ్యవస్థాపకులకు వారి వెంచర్లను వృద్ధి చేసుకోవడానికి అవసరమైన వనరులు, మార్గదర్శనం, అందుకు అనుగుణమైన వాతావరణాన్ని పెంపొందించే లక్ష్యంతో ఉమెన్




యాక్సిలరేషన్ ప్రోగ్రామ్ కింద ఈ భాగస్వామ్యాన్ని ప్రారంభించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్ యొక్క ఆవిష్కరణ, వ్యవస్థాపక కేంద్రమైన వెంచర్ డెవలప్ మెంట్ సెంటర్ (వీడీసీ) దీనిని నిర్వహించనున్నది. ఈ అవగాహనా ఒప్పందంపై గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కృతి గుప్తా, వీ హబ్ డైరెక్టర్ (సామాజిక ప్రభావం, వ్యవస్థాపకత) జాహిద్ అఖ్తర్ షేక్ లు సంతకాలు చేశారు. వీడీసీ డిప్యూటీ డైరెక్టర్ ఫక్రుద్దీన్ షేక్ ఈ కార్యక్రమాన్ని అమలు చేయడంలో కీలక కార్యాచరణ పోషించడమే గాక, వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థలను పెంపొందించడంలో గీతం చురుకైన పాత్రను పునరుద్ఘాటిస్తారు. ఈ కార్యక్రమంలో వీ హబ్ సీఈవో పి.సీత, వీడీసీ కోచ్ లు, ఈ-క్లబ్ సభ్యులు, అధ్యాపకులు, విభాగాధిపతులు, బీబీఏ విద్యార్థి వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీ హబ్, తెలంగాణ ప్రభుత్వంతో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం విద్య, వ్యవస్థాపకత, సహకారం ద్వారా సమ్మిళిత, వినూత్న, స్థిరమైన వృద్ధిని పెంపొందించడంలో గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.



# అన్ని శాఖల సమన్వయంతో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు ఆపాలి

## కలెక్టర్ డా,సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ స్కానింగ్ సెంటర్ల పై సమీక్ష సమావేశం మల్టీ మెంబర్ అప్ప్రాప్రియేట్ అథారిటీ మీటింగ్ కలెక్టర్ చాంబర్లో నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు సమావేషపు ఎజెండా గురించి వివరించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గర్భస్థ పిండలింగ నిర్ధారణ స్కానింగ్ సెంటర్ల పై దృష్టి సారించాలి అని తెలిపినారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా భ్రూణ హత్యలు జరగకుండా చూడాలన్నారు. వరంగల్ జిల్లాలోనీ కొన్ని మండలాలలో లింగ నిర్ధారణ చేయడం వలన అక్కడి సెక్స్ రేషియో నిష్పత్తి చాలా వ్యత్యాసమున్నదని. వ్యత్యాసం వలన భవిష్యత్తు తరాలకు సమస్యలు ఎదురవుతాయని తెలిపినారు. కార్యక్రమం లో కోర్టు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కోట్ల రాధాదేవి డీసీపీ, అంకిత్ కుమార్ సంక్వాలే, ఎన్జీఓ మండల పరశురాములు,మామునూరు ఏసిపి తిరుపతి, ఆచార్య, అనిల్ కుమార్ ,ఇన్స్పెక్టర్ వెంకన్న, శ్రీదేవి ఇన్స్పెక్టర్ సిసిఆర్బి కమలాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# బిఎస్పీ శేరిలింగంపల్లి ఇంచార్జి గా శంకరోళ్ల సురేష్ ముదిరాజ్ నియామకం

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:

బిఎస్పీ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి గా మియాపూర్, మక్త గ్రామానికి చెందిన శంకరోళ్ల సురేష్ ముదిరాజ్ నియామకం అయినట్లు అయన తెలిపాడు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు, నాపై నమ్మకం ఉంచి తనకు ఈ బాధ్యతలు అప్పగించిన%శీ%దుకు జిల్లా ఇంచార్జి శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లి పల్లి లో పార్టీ నీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని, అందుకు అందరి సలహాలు, సూచనలు తీసుకొని ముందుకు వెళ్తానని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు ఎం. నాగరాజు, కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు చిన్న, వై.లక్ష్మి, వై. నాగేశ్వర్ రావు, సురేఖ, బాబూఖాన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అందరం కలిసి కట్టుగా పనిచేస్తూ పార్టీ నియమనిబంధనలకు కట్టుబడి పని చేస్తామని పేర్కొన్నారు.

# ఆకునూరులో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

చేర్యాల, అక్షిత ప్రతినిధి:

చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో హనుమాన్ దీక్ష స్వాముల ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఘనంగా అభయాంజనేయ స్వామి సంకీర్తన మరియు భక్తిశ్రద్ధలతో నృత్యాలు చేస్తూ, జై శ్రీరామ్- జై జై శ్రీరామ్ నినాదాలతో హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు పాల బాలరాజు, ఆకుల రాజు, శనిగరం లక్ష్మణ్, అందె నాని బాబు, గాజుల చంద్రకాంత్, బోయిని నరేష్, పాల సాయిలు, జూపల్లి కార్తిక్ రెడ్డి, అనుముల రాజశేఖర్ రెడ్డి, కరెడ్ల రాజేందర్ రెడ్డి, పెంటపర్తి మల్లారెడ్డి, పెంటపర్తి కృష్ణారెడ్డి, పెంటపర్తి ప్రశాంత్ రెడ్డి, సూర సంపత్, రణం ప్రశాంత్, బోయిని రాము, పోరండ్ల వెంకటేశ్వర్లు, రణం సత్యం, ఉడుత బాలరాజు, అనుముల రాజశేఖర్ రెడ్డి, కడుదూరి వీరయ్య, భూమని భాస్కర్, కడారి నవీన్, కోయినేని క్రాంతి మరియు అభయాంజనేయ స్వామి భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణకు పాటు పడదాం...!

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రం ఆర్యవైశ్య మహాసభ మండ ల అధ్యక్షులు కొత్తపెల్లి రాజ య్య స్వగృహంలో మంగళ వారం హనుమాన్ స్వాము లకు భిక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా శివరామకృష్ణ భజన మండలి వ్యవస్థాపక అధ్యక్షులు, రిటైర్డ్ సీఐ ఏపీ రాజయ్య ముఖ్యఅతిథిగా హాజర య్యారు. వందమందికి పైగా హనుమాన్ స్వాములు హాజరు కాగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ మానవుడు భక్తి భావంతో ఆధ్యాత్మిక చింతనలో గడ పాలని పిలుపునిచ్చారు. హనుమాన్ దీక్షా సమయం లో ప్రస్తుత దైనందన జీవి తంలో భక్తుల సౌకర్యార్థం 11, 21, 41 రోజుల పాటు దీక్షను వేసుకునేలా మూడు కేటగిరీలుగా విభజించడం జరిగిందన్నారు. హనుమాన్ దీక్ష మాల ధారణ ధరించి స్వామి సేవలో తరిస్తూనే మన జీవితంలో చెడు అల వాటును వదిలేసినప్పుడే ఈ మండల దీక్షకు సార్థకత ఉం టుందన్నారు. మన ధర్మాన్ని, సంస్కృతిని కాపాడడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. జూదం, తాగుడు ఇలాంటి చెడు అలవాట్లను దరిచేర నియ్యొద్దని సూచించారు. హిందూ ధర్మము గొప్పదనాన్ని నలుగు దిక్కుల చాటడంలో హనుమాన్ స్వాములు ముందు వరుసలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గురుస్వాములు, స్వాములు చింతల బాలయ్య, గుంటి పల్లి శ్రీనివాస్, గుంటిపల్లి మల్లికార్జున్, దొంతుల చంద్రమౌళి, నాగేందర్, రాజు, మల్లేష్, కరుణాకర్, మల్లేశం, రంగరాజు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల జాతరను జయప్రదం చేద్దాం

## హైదరాబాద్ జలవిహార్ రజతోత్సవ సభకు తరలిరావాలి టీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్



నల్గొండ, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ సభకు జర్నలిస్టు సమాజం స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని టీయూడబ్ల్యూజె నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గుండగోని జయ శంకర్ గౌడ్ కోరారు. టీజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవం రోజు ఈనెల 31 వ తేదీన 25 సంవత్సరాల సంద ర్భంగా హైదరాబాద్ లో నిర్వహించే రజతోత్సవ సభకు జిల్లా నుండి జర్నలిస్ట్ సోదరులు పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు. సోమవారం నల్లగొండలో టీజేఎఫ్ రజతోత్సవాల సంబంధిత పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2001 మే నెలలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా టీజేఎఫ్ విర్భవించిందన్నారు. ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఉ ద్యమంలో ముందు వరుసలో నిలబడి రాష్ట్ర సాధించడంలో కీలక భూమిక పోషించిందన్నారు. టీజేఎఫ్ ఏర్పడి 25 సంవత్సరాలు , పూర్తి అవుతున్న సందర్భంగా హైదరాబాద్ లోని జలవిహార్ లో 'జర్నలిస్ట్ ల జాతర 'ను నిర్వహిస్తున్నారని, ఈ జాతరకు అన్నీ రాజకీయ పార్టీల ముఖ్యులు హాజరవుతారన్నారు. హైదరాబాదులోని జలవిహార్ లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రవితోత్సవ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ జాతరకు జిల్లాలోని అన్ని మండలాల నుంచి జర్నలిస్టు సోదరులు కావాలని అన్నా రు. టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ అధ్యక్షతన రజతోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేషరాజుపల్లి వీరస్వామి, యూనియన్ జిల్లాప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాలింక గురుపాదం, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి సల్వాది జానయ్య, నాయకులు కంది వేణు, శ్రీనివాస్, దండంపల్లి రవి కుమార్, ఉబ్బని సైదులు, ఓడపల్లి మధు, ముచ్చర్ల శ్రీనివాస్, పెద్దగోని మధు, మహేశ్వరపు రాంప్రసాద్, రె మిడాల మధు, పాలకూరి శేఖర్, జాజాల కృష్ణ, భాస్కర్ , వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్ఎస్‌లో నిఖిల్ రెడ్డి 11వ ర్యాంకు




మిర్యాలగూడ, మే 20 అక్షిత ప్రతినిధి :

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ఇండియన్ ఫారెస్టు సర్వీస్ (ఐఎఫ్ఎస్) పరీక్షల నేడు ప్రకటించిన ఫలితాల్లో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన చాడ నిఖిల్ రెడ్డి 11వ ర్యాంకు సాధించారు. మిర్యాలగూడ పట్టణం వాసవీ కాలనీలో నివసించే చాడ శ్రీనివాస్ రెడ్డి, సునందలు తనయుడు నిఖిల్. 9, 10తరగతులు మిర్యాలగూడలో అభ్యసించి 2012లో పదో తరగతిలో ఏపీలోని గూడవల్లి కేకేఆర్ గౌతం స్కూల్లో, 2014లో చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, 2018లో న్యూ ఢిల్లీ ఐఐటిలో చదివి 91 ర్యాంకు సాధించారు. కొన్నాళ్ళు సాఫ్టు వేర్ ఉద్యోగం చేసిన అప్పటి నుండి సివిల్స్ సర్వీస్ పరీక్షలకు సిద్ధమయ్యాడు. ఇటీవల యుపిఎస్సీ నిర్వహించిన సివిల్స్ పరీక్షలలో ఇండియన్ ఫారెస్టు సర్వీస్ 11వ ర్యాంకు సాధించాడు. నిఖిల్ తల్లిదండ్రులు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. తండ్రి శ్రీనివాస్ రెడ్డి వేములపల్లి మండలం శెట్టిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు, అదేవిధంగా తల్లి సునంద మిర్యాలగూడ పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా, అక్క నల్లగొండ ఆర్ అండ్ బి డివిజన్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పని చేస్తున్నారు. ఐఎఫ్ఎస్ లో 11వ ర్యాంకు సాధించడం పట్ల ఆనందం, సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ఘనంగా హనుమాన్ దీక్ష స్వాముల సంకీర్తన

చేర్యాల, అక్షిత ప్రతినిధి:

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామంలో హనుమాన్ దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలో హనుమాన్ దీక్ష స్వాములు భక్తిశ్రద్ధలతో హనుమాన్ సంకీర్తన భజనలు మరియు జై శ్రీరామ్, జై జై శ్రీరామ్ నినాదాలతో వాడ వాడల ఊరేగింపుగా తిరుగుతూ హనుమాన్ సంకీర్తనలతో ఘనంగా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు తౌట బాలరాజు, కరెడ్ల భూపాల్ రెడ్డి, వజ్రోజు నాగరాజు, రాళ్లబండి మల్లికార్జున చారి, పోలబోయిన రవి, పోలబోయిన సాయి, మరియు హనుమాన్ బాల దీక్ష స్వాములు, హనుమాన్ భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

